


16వ పేజీలో...

### మణుగూరులో మళ్లీ

# భూకంపం

**- భయంతో వణికిన ప్రజలు**

**- 5సెకండ్ల పాటు కంపించిన భూమి**

మణుగూరు మండలంలో శుక్రవారం భూమి మళ్లీ కంపించింది. మణుగూరు మండల, పట్టణ ప్రజలు భూకంపానికి భయంతో వణికిపోయారు. తెల్లవారుజామున సుమారు 4గంటల 23నిమిషాల ప్రాంతంలో ఒక్కసారిగా భూమి కంపించింది. భూకంప తీవ్రత రిక్టరు స్కేలుపై 3.6గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది.


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 26, ఆగష్టు 2023 16 పేజీలు


గోదారి జలాలతో మీ పాదాలు కడిగాకే రాజకీయ నిష్క్రమణ

పదవులు నాకు అలంకారం కాదు

నమ్ముకున్న ప్రజలు గర్వపడేలా పనిచేశా

నా రాజకీయ జీవితాన్ని మీ చేతుల్లో పెడుతున్నా

మీ ప్రేమ ఉన్నంతకాలం నన్నువరూ మీకు దూరం చేయలేరు

హైదరాబాద్ నుండి ఖమ్మం వచ్చిన తుమ్మలకు అభిమానుల ఘన స్వాగతం

వేలాది కార్లతో భారీ ప్రదర్శన

నాయకన్‌గూడెం నుండి ఖమ్మం వరకూ జననీరాజనం

## తల వంచే పరిస్థితే వస్తే..

# నా తల నరుక్కుంటా





**బరాబర్ పోటీలో ఉంటా : మాజీ మంత్రి తుమ్మల**

నాగలి పట్టి పొలం దున్నుకునే నన్ను ఆశీర్వదించి రాజకీయంగా ఎన్నో పదవులు కట్టబెట్టిన జిల్లా ప్రజలు గర్వపడేలానే భవిష్యత్తులో కూడా పనిచేస్తానని మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తనను అభిమానించే ప్రజలు తలదించుకునేలా ఏనాడూ ప్రవర్తించలేదని ఒకవేళ అటువంటి పరిస్థితే వస్తే తన తలనే నరుక్కుంటానని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రకటన తర్వాత పాలేరు టికెట్ రాకపోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్న తుమ్మల తన రాజకీయ భవితవ్యంపై అనుచరులతో చర్చించేందుకు శుక్రవారం హైదరాబాద్ నుంచి ఖమ్మంకు చేరుకున్నారు. ఖమ్మంకు వస్తున్న తుమ్మలకు ఘన స్వాగతం పలికేందుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయన అనుచరులు పెద్ద ఎత్తున నాయకన్‌గూడెంకు తరలివెళ్లారు. 2 వేల కార్లతో భారీ ర్యాలీగా వెళ్లి తుమ్మలకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఖమ్మంలో తన నివాసంలో అభిమానులను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పోటీచేసి తీరుతానని పునరుద్ఘాటించారు.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

### తుమ్మల అడుగులపై..

## కేసీఆర్ ఆరా



పొంగులేటి విషయంలో నాడు ఏ మాత్రం స్పందించని అధిష్టానం

తుమ్మల విషయంలో మాత్రం అప్రమత్తం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభావం ఉండొచ్చని అంచనా

అందుబాటులో ఉన్న నేతలతో సీఎం సమావేశం

నేడు అభ్యర్థులందరూ హైదరాబాద్‌కు రావాలని పిలుపు



16వ పేజీలో...

## దళితబంధు పథకం దరఖాస్తులపై విచారణ ప్రక్రియ చేపట్టాలి



దళితబంధు పథకానికి వచ్చిన దరఖాస్తులు విచారణ ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల దళితబంధు నియోజకవర్గ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీవోసీ మినీ సమావేశ మందిరంలో దళితబంధు రెండవ విడత దరఖాస్తులు పరిశీలన, మొదటి విడత ఏర్పాటు చేసిన యూనిట్లు నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు.

### శ్రావణ శుక్రవారం రాజకీయ..

# ప్రకంపనలు

బిఆర్ఎస్‌కి అనుకోని ఎదురుదెబ్బ

సత్తుపల్లి-అశ్వారావుపేటల్లో అనూహ్య పరిణామాలు

తుమ్మల తిరుగుబాటుతో సరికొత్త సమీకరణలు

కాంగ్రెస్‌లో మరింత జోష్

అశ్వారావుపేట/సత్తుపల్లి : ప్రభాతవార్త

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తాజా రాజకీయ నిర్ణయం., అధికార బిఆర్ఎస్ భవిష్యత్తుని ఇరకాటంలో పడేసినట్లే కనిపిస్తున్నది. ఆయన కాంగ్రెస్ పార్టీలో ఇంకా చేరలేదుగానీ., శుక్రవారం నాటి హడావిడి మాత్రం ఇక ఆ తంతు లాంఛనమే అన్నట్లున్నది. సత్తుపల్లి-అశ్వారావుపేట అసెంబ్లీ నియోజక వర్గాల నుంచి పెద్దఎత్తున తుమ్మల అనుచరులు "చలో నాయకన్‌గూడెం" సప్తాహానికి హాజరుకావడంతో, కారులో బేజారు కమ్ముకున్నదనే

తుమ్మల కోసం తరలిన అశ్వారావుపేట ప్రముఖులు



2వ పేజీలో...

అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఈరెండు సెగ్మెంట్లలో నేటిదాకా అధికార పార్టీలో ద్వితీయ లేదా తృతీయ శ్రేణి నాయకులుగా చెలామణి అయినవారిలో 80శాతానికి పైగా, ఈరోజు తుమ్మలకు ఎదురేగి స్వాగతం పలికారు. ఇక్కడ మనం గమనించాల్సిందేమంటే., తుమ్మల నాగేశ్వరరావు గులాబి పార్టీ తరఫున జిల్లాలోకి అడుగుపెట్టడంలేదు. ఆమాట కొస్తే దానికి వ్యతిరేకంగా ఆయన కదంతొక్కినప్పుడు, వీళ్ళంతా సంఘీబావం ప్రకటించారంటే, ఇంతపెద్దమొత్తంలోని

# తలవంచే పరిస్థితే వస్తే నా తల నరుక్కుంటా

(మొదటి పేజీ తరువాయి..)

గోదావరి జలాలను పాలేరుకు తెచ్చి మీ కాళ్ళు కడిగిన తరువాతే రాజకీయాల నుండి నిష్క్రమిస్తానని అన్నారు. రాజకీయాలను ఏనాడు స్వంత ప్రయోజనాల కోసం వాడుకోలేదని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు సుఖ శాంతులు, అష్టైశ్వర్యాలతో ఉండాలనేదే తన ధ్యేయం అన్నారు... ఖమ్మం జిల్లాలో ఎందరో రాజకీయ ప్రముఖులకు రాని అవకాశాలు తనకు వచ్చాయని పదవులకు ఏనాడు అలంకరంగా కానీ అహంకారంగా గానీ భావించలేదని అన్నారు. ఎన్నోసార్లు రాజకీయంగా కింద పడ్డప్పుడల్లా తనను నిలబెట్టిన ప్రజలకు పాదాభివందనం చేస్తున్నానని అన్నారు. తన రాజకీయ భవిష్యత్తును ప్రజల చేతులలో పెడుతున్నానని ఉద్వేగభరితమయ్యారు.. ప్రజలిచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేశానని, ఉభయ రాష్ట్రాలలో ఎన్నో సాగునీటి ప్రాజెక్టులను వారిచ్చిన స్ఫూర్తితోనే పూర్తి చేశానన్నారు. సమగ్రాభివృద్దే జీవిత లక్ష్యంగా పెట్టుకున్నానని తెలిపారు.. అందుకే మళ్ళీ తాను శాసన సభ్యునిగా నిలబడి గెలుస్తానని ప్రకటించారు. ఇంతటి అభిమానం తనపై చూపిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కొంత మంది తనను రాజకీయాలకు దూరం చేశామని శునకానందం పొందుతున్నారని అయినా ఎవరినీ విమర్శించదలుచుకోలేదని అన్నారు.

## తుమ్మల అడుగులపై కేసీఆర్ ఆరా

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ కదలికలపై బీఆర్ఎస్ అధిష్టానం ఎప్పటికప్పుడు ఆరా తీస్తోంది. గతంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి నేతలు పార్టీని వీడినా పెద్దగా పట్టించుకోని సీఎం కేసీఆర్ తుమ్మల విషయంలో మాత్రం స్వయంగా తానే పర్యవేక్షిస్తుండడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇప్పటికే ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావును తుమ్మల వద్దకు ప్రత్యేక దూతగా పంపించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. బీఆర్ఎస్‌ను వీడడంతో పాటు రాజకీయంగా తాడో పేడో అన్నట్లుగా తుమ్మల అడుగులు పడుతుండడంతో బీఆర్ఎస్ ఇప్పటికే నష్ట నివారణ చర్యలకు ఉపక్రయించింది.

శుక్రవారం అందుబాటులో ఉన్న నేతల ద్వారా తుమ్మల కదలికలపై ఆరా తీసిన కేసీఆర్ శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతలతో ప్రత్యేకంగా మాట్లాడనున్నారు.

ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లో అందుబాటులో ఉండాలని ఇటీవల పార్టీ ప్రకటించిన పది మంది అభ్యర్థులకు వర్తమానం అందినట్లు సమాచారం. అయితే నాటి టీడీపీ నుంచి బీఆర్ఎస్ వరకూ రాజకీయంగా ప్రతీ పల్లెతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉన్న తుమ్మల ప్రభావాన్ని బీఆర్ఎస్ ఏ స్థాయిలో ఎదుర్కొంటుందో వేచి చూడాల్సి ఉంది.

# శ్రావణ శుక్రవారం రాజకీయ ప్రకంపనలు

(మొదటి పేజీ తరువాయి..)

అనే శక్తి "బిఆర్ఎస్" తో లేనప్పుడు ఈ ప్రభ ఎలా వెలుగుతుందో చూస్తామంటూ, ఆయన ప్రధాన అనుచరుల్లో చాలామంది సవాల్ చేస్తున్నారు. సరే ఇందులో ఎంతవరకూ నిజమున్నదో, వీళ్ళు లేకుండా అధికారపార్టీ మనుగడ ఎలా ఉంటుందో అదంతా భవిష్యత్తులో ప్రజలు తేలుస్తారు. అది వేరే సంగతి. కానీ ఇక్కడ చెప్పొచ్చేదేమంటే, సత్తుపల్లి–అశ్వారావుపేట నియోజకవర్గాల నుంచి పెద్దఎత్తున బిఆర్ఎస్ లో పనిచేస్తున్న నాయకులు కార్యకర్తలు నాయకన్‌గూడెం తరలిపోయారు. అశ్వారావుపేట సిగ్మెంట్‌లో అయితే.,దమ్మపేట–అశ్వారావుపేట మండలాల్లోని ప్రధాన శ్రేణి నాయకులు.,అగ్రజునికి నేరుగా చెప్పినతరువాతనే ఈ పనిచేసినట్లు తెలిసింది. "మేము మీ వెంట ఉండలేము.,అవతల తుమ్మల మాకు ముఖ్యం.,దయచేసి ఏమీ అనుకోకండి.,మా తరఫున పలు సంక్షేమ పథకాల కోసం ఇచ్చిన లబ్ధిదారులను మాత్రం ఎంపికచేసి పెట్టండి" అంటూ నిర్మోహమాటంగా "పెద్దసార్" కి తెగేసి చెప్పేసినట్లుగా ప్రచారం జరుగుతున్నది. "సరే మీ ఇష్టం ఇందులో నేను చేసేది ఏముంది" అని ఆయన భారంగా నిట్టూర్చారట. దీంతో తెలుగుదేశం లోని పాత క్యాడర్ ని సంప్రదించి ఈ పరిస్థితుల్లో మాకు అండగా ఉండమని కొందరు కోరినా, మేం ఇప్పుడు గుర్తొచ్చామా అంటూ వాళ్ళుకూడా మొఖం తిప్పేసుకున్నారట. ఇప్పుడు ఈ నియోజకవర్గంలో చరిత్ర పునరావృతమైంది. ఎలా అంటే 2014 లో వైఎస్ఆర్‌సిపి తరఫున గెలిచిన తాటి.వెంకటేశ్వర్లు టిఆర్ఎస్‌లో చేరి, 2018లో కారు గుర్తుపై నిలబడి విజయంకోసం ఎదురీదారు. సేమ్‌టుసేం ఇప్పుడూ అదే జరుగుతున్నది. 2018లో సైకిల్ గుర్తుమీద గెలిచిన మెచ్చా.నాగేశ్వరావు కూడా ఇప్పుడు అనూహ్యంగా "కారు" సింబల్‌తోనే ఎన్నికల పోరాటానికి సిద్ధపడుతున్నారు. నాడు ఈయన విజయానికి మూలమైన తెలుగుదేశం–కాంగ్రెస్ పార్టీల క్యాడర్ మొత్తం ఈనాడు "పొంగులేటి–తుమ్మల" గ్రూపులుగా ఇమిడిపోయి, ఈ రెండు శిబిరాలూ కాంగ్రెస్ హస్తాలో ఒదిగిపోతున్నాయి. ఇప్పుడు మెచ్చా.నాగేశ్వరరావు కేవలం అధికార బిఆర్ఎస్ బలగం, తన మంచితనం ఈరెంటి పునాదులమీదనే ఆయన తన అదృష్టాన్ని పరీక్షించుకోవాల్సిన పరిస్థితి వచ్చిపడింది. నియోజకవర్గ వ్యాప్తంగా సాధించిన అభివృద్ధి–సంక్షేమ కార్యక్రమాల వల్ల పార్టీకి సొంత బలం పెరిగిందని, 2018 నాటి పరిస్థితి ఇప్పుడు లేదని, దీనికి తోడు ఎంఎల్ఎ ఉన్నత వ్యక్తిత్వం కూడా ఆయన విజయానికి సహకరిస్తాయని, మెచ్చా వర్గం బలంగా నమ్ముతున్నది. సీనియర్ రాజకీయ నాయకులు దామెరకుమార మురళీ మహీపాల్, నార్లపాటి రాములు, జెకెవి రమణరావు, పుట్టా.సత్యం, అశ్వారావుపేట ఛాంబర్‌ఆఫ్‌కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్, ఫౌండ్రీ బాజీ, నారాయణపురం సహకారసంఘం అధ్యక్షులు నిర్మల పుల్లారావు, తదితర ప్రముఖులు అశ్వారావుపేట నుంచి తుమ్మల వెంట నడిచారు. అలానే దమ్మపేట నుంచి జడ్‌పిటిసి సభ్యులు పైడి.వెంకటేశ్వరరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, ఎర్రా వసంతరావు, తదితర అనుచరగణం నాయకన్‌గూడెం హాజరయ్యారు. ఇదే విధంగా నియోజకవర్గమంతా ఉన్నది. వీళ్ళంతా ఇప్పటిదాకా బిఆర్ఎస్ కే సహకారమందించారు. ఇకపై ఇది ఉండదని అర్థం. కేవలం తన సొంతబలాన్ని మాత్రమే నమ్ముకోవాల్సి ఉంటుంది. కాంగ్రెస్–తెలుగుదేశం–అధికారపార్టీలోని అసమ్మతి–ఈ మూడింటినీ తట్టుకుని నిలబడగలిగే మానసికస్థయిర్యాన్ని సమకూర్చుకోవాలి.

**సత్తుపల్లి లోనూ ఇదే పరిస్థితి :**

ఇప్పటికి మూడు పర్యాయాలుగా విజయం సాధిస్తున్న ఎంఎల్ఎ సండ్ర వెంకటవీరయ్య కి కూడా ఇకపై తుమ్మల అనుచరగణ సహాయనిరాకరణ తప్పదా అనిపిస్తున్నది. నిజానికి 2009–2014–2018 ఈ మూడు సార్లూ వీరయ్య గెలిచింది సైకిల్ గుర్తుమీదనే. తొలిసారిగా 15 ఏళ్ళ తరువాత కారు సింబల్ చేతపట్టి తలపడుతున్నారు. అటు తుమ్మల ఇటు పొంగులేటి గ్రూపుల యావత్ క్యాడర్ ఒకటై సంఘటితంగా అధికార పార్టీని ప్రతిఘటించే విచిత్ర సన్నివేశాలు చూడబోతున్నాం. ఈ స్థితిలో సండ్ర వెంకటవీరయ్యకి ఉన్న ఏకైక మార్గం ఆయన స్వశక్తి మాత్రమే. కోటానుకోట్ల నిధులు తెచ్చి సత్తుపల్లి రూపురేఖలు మార్చారాయన. సంక్షేమం సంగతి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ప్రతీ వారితో ఆయనకు సన్నిహిత సంబంధాలున్నాయి. అజాతశత్రువనే పేరు అయన సొంతం. ఈ క్వాలిఫికేషన్లే ఇప్పుడు సండ్రకి అండగా నిలబడాలి. ఏం జరుగుతుందో చూద్దాం. ఆ పదవి ఎవరికి రాసిపెటి ఉందో మరి. సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, కాజా శ్రీనివాసరావు తదితర ప్రముఖుల నేతృత్వంలో నియోజకవర్గ వ్యాప్తంగా పెద్దఎత్తున క్యాడర్ తుమ్మలకి స్వాగతం పలికి ఆయన వెంటే నడుస్తున్నది. ఈ పర్యవసానాలు సత్తుపలి–అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ మీద మరి ఎలాంటి ప్రభావం చూపుతుందో ఎన్నికల ఫలితాలు చూస్తే తప్ప చెప్పలేం కదా.

# హన్మకొండ పశ్చిమలో కాంగ్రెస్‌దే విజయం

రాష్ట్ర మైనారిటి సెల్ ప్రధాన కార్యదర్శి రాహత్ పర్వీన్

వరంగల్ ఆగష్టు 25 ప్రభాతవార్త:

రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే ఖచ్చితమైన విజయం సాధిస్తుందని రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి కంటెస్టేడ్ కార్పొరేటర్ శ్రీమతి రాహత్ పర్వీన్ అన్నారు. గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 11వ డివిజన్లో రాబోయే ఎన్నికల్లో జంగా రాఘవరెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆరెస్ అవినీతి అక్రమాలకు ప్రజలు బలి



అవుతున్నారని, కెసిఆర్ కటుంబ పాలనతో విసిగి పోయారాని అన్నారు. కాంగ్రెస్ పాలనలోనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు సంతోషంగా జీవించారాని ఇప్పుడు కూడా కాంగ్రెస్ హయాంలోనే ప్రశాంతంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిత రెడ్డి, మహాలక్ష్మి, మంజుల, రవళి,అస్మా, తబస్సు, జహేదా, జమ్రుత్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్స్ పంచేవరకు వెనక్కి తగ్గం

దాడులు చేయిస్తే ప్రశ్నించడం ఆపుదామను కోవడం మూర్ఖత్వం

తూర్పులో అభివృద్ధి ఎక్కడ చేసావో దమ్ముంటే చూపించాలి

ఏడు శాఖల మంత్రి వచ్చి ఎక్కడ అభివృద్ధికి పునాదులు వేసాడు

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు



వరంగల్ ఆగష్టు 25 ప్రభాతవార్త:

అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్‌రూమ్స్ పంచేవరకు వెనక్కి తగ్గేది లేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు కోవ లక్ష్మణ్ పిలుపు మేరకు శుక్రవారం ఎంజీఎం సెంటర్లోని వరంగల్ తహసీల్దార్ కార్యాలయం ముందు తూర్పు బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా ఇన్చార్జి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో ధర్నా కార్యక్రమం నిర్వంచారు. నిరసన ధర్నా అనంతరం తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవినీతి అక్రమాలపై ప్రశ్నిస్తే రౌడిలతో పోలీసులతో దాడులు చేదులు చేయిస్తే ఆగిపోతామని అనుకోవడం బిఆరెస్ నాయకుల మూర్ఖత్వం అని అన్నారు. తూర్పులో అభివృద్ధి ఎక్కడ చేశారో చూపించాలని నగరంలో తొమ్మిది ఇంచుల ప్రతీ రోడ్డు ఎక్కడ వేసినా కేంద్రం నిధులతో వేసిందని అన్నారు. తూర్పు ప్రజలకు పక్క నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్స్ ఇస్తామంటున్న దద్దమ్మ ఎమ్మెల్యే మరెక్కడా ఉండడని హేద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, తూర్పు నాయకులు వన్నాల వెంకటరమణ, గంటా రవికుమార్, అల్లం నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఆధ్యక్షులు కందిమల్ల మహేష్, ఐటీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఆడెపు వెంకటేష్, ఇనుముల అరుణ్ డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి విదేయతకు దక్కిన గౌరవం

కెసిఆర్ ఆశీర్వాదం తూర్పు ప్రజల ఆశీస్సులు ఉన్నాయి

బిఆరెస్ నాయకులు వద్దే కోటేశ్వర్ రావు

వరంగల్ ఆగష్టు 25 ప్రభాతవార్త:

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధికి ఆయన విధేయతకు కెసిఆర్ టికెట్ ఇచ్చి స్వపక్షం ప్రతిపక్షం నోళ్లు మూయించాడని బిఆరెస్ నాయకులు వద్దే కోటేశ్వర్ రావు అన్నారు. ఎమ్మెల్యే నరేందర్‌కు మరో బిఆర్ఎస్ టికెట్ ప్రకటించిన సందర్భంగా స్థానిక ప్రముఖ నాయకులు కలిసి అభినందనలు తెలిపి సత్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎమ్మెల్యేకు మరోమారు అవకాశం కల్పించి కెసిఆర్ ప్రజల ఋణం తీర్చుకునే అవకాశం కల్పించాడని అన్నారు. ఎమ్మెల్యేను గెలిపించి కెసిఆర్‌కు కానుకగా ఇవ్వాల్సిన బాద్యత జిల్లాలోని మంత్రులు, నియోజకవర్గ నాయకులకు, చైర్మన్లు, మేయర్, ఇతర ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలకు ఉందని అన్నారు. ఒక సామాన్య కార్యకర్తకు రెండు సార్లు ఆర్బన్ అధ్యక్షుడిగా, మేయర్‌గా, ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అలాంటిది ఒక్క కెసిఆర్‌కే సాధ్యం అన్నారు. కరోనాతో కొంత సమయం పోయినా గొప్ప కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపట్టాడని తూర్పులో గులాబీ ఎగురవేసి అభివృద్ధికి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేకు బలం బలగం కార్యకర్తలు ప్రజలేనని సామాన్య కార్యకర్తగా వచ్చిన ఆయనకే తెలుసని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రాచర్ల కుమారస్వామి, వంగరి రమేష్, మార్త రాజు కృష్ణ, శ్రీను పాల్గొన్నారు.

## ఐ.హెచ్.ఆర్.సి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా గడ్డం సుభద్ర

హైకోర్టు న్యాయమూర్తి చేతుల మీదుగా గుర్తింపు కార్డు స్వీకరణ

వరంగల్ ఆగష్టు 25 ప్రభాతవార్త:

జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నల్లబెల్లి గ్రామానికి చెందిన గడ్డం సుభద్ర హైదరాబాద్ హైకోర్టు న్యాయమూర్తి తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ జి.చంద్రయ్య చేతుల మీదుగా గుర్తింపు కార్డును అందుకున్నారు. ఈ సందర్బంగా గడ్డం సుభద్ర మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుండి జీతీయ మానవ హక్కుల ఆర్గనేషన్లో వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా పని చేసానని అన్నారు. జిల్లాల్లో మహిళా సమస్యల గురించి ఉన్న అధికారుల దృష్టికి తీసుకుపోవడం ఎస్సీ, ఎస్టి బీసీ మైనార్టీ పేద ప్రజల కోసం నిరంతరం ప్రజల మధ్యలో ఉండి మహిళా సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నానని తెలిపారు. ఈ ఎన్నిక చేయబడిన జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ కుమ్ము ఐరప్పకు తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ జి చంద్రయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# మూడేళ్ల బాలుడుని మింగిన కారు

కామేపల్లి, ఆగస్టు 25 (ప్రభాతవార్త):
మూడేళ్ల బాలుడు ని కార్ డోర్ మింగేసిన విషాద సంఘటన కామేపల్లి మండలం రుక్కితండా గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. బానోత్ అశోక్, అనూష దంపతుల మూడేళ్ల బాలుడు పార్థు తమ ఇంటి



ముందు ఆడుకుంటూ సమీపంలో నిలిపి ఉన్న కార్ వద్దకు వెళ్ళాడు. కారులోకి వెళ్ళడంతో డోర్ లాక్ అయింది. తల్లిదండ్రులు గమనించకపో వడంతో పిల్లవాడి ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. ఈ విషాద సంఘటన తెలుసుకున్న తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్తులు బాలుడు మృతదేహాన్ని చూసి కన్నీరు పెట్టుకుంటున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

తల్లాడ, ఆగస్టు 25, (ప్రభాతవార్త)
మండల కేంద్రమైన తల్లాడలో మిల్లుల సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. శుక్రవారం సాయంత్రం అన్నారుగూడెం ప్రధాన రోడ్డుకు సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా రావడంతో ఢీకొనగా అన్నారుగూడెంకు చెందిన కె. నరేష్‌కు తీవ్ర గాయాలు కాగా, తిరువూరుకు చెందిన మరో





యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలిసిన వెంటనే అన్నారుగూడెంకు చెందిన నరేష్‌ను చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించారు.

## ఓటు హక్కుకై నమోదు చేసుకోండి



అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 25, (ప్రభాతవార్త)
1-10-2023 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకు నమోదు చేసుకోవాలనితహశీల్దార్ జగదీశ్వర ప్రసాద్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్‌ఓలు,ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని, ఆదివారాలలోప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలను చేపడుతున్నామని, ప్రతి గ్రామాలలో బిఎల్‌ఓలు అందుబాటులో ఉంటారని, అర్హులైన ప్రతి ఒక్కరూ సంబంధిత ధృవ పత్రాలతో బిఎల్‌ఓలను సంప్రదించి ఓటుహక్కుకైనమోదు చేసుకోవాలన్నారు. అదేవిధంగా గతంలో ఓటు హక్కు కలిగి ఉండి ఏమైనా సవరణలు ఉంటే వారు కూడా ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

## నాపై దుష్ప్రచారాలు నమ్మవద్దు..

### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇందిర

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 25 ప్రభాతవార్త :
నియోజకవర్గంలో కొంతమంది పనిగట్టుకుని తాను స్టేషన్‌ఘన్‌పూర్‌లో పోటీ చేయకుండా వేరే నియోజకవర్గానికి వెళ్తుతున్నానని దుష్ప్రచారం చేస్తున్నారని అది పూర్తిగా అవాస్తవమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర అన్నారు. శుక్రవారం ఇందిర మాట్లాడుతూ కడియం శ్రీహరి లా సొంత నియోజకవర్గం వదిలి పక్క నియోజకవర్గంలో పోటీ చేసే నీచమైన సంస్కృతి తనది కాదన్నారు. తాను ఘన్‌పూర్ నియోజకవర్గంలోనే పోటీ చేస్తానని తెలిపారు. కడియం ఓటమి భయంతోనే కోట్లరూపాయలు ఖర్చుచేసి ర్యాలీ తీశారని ఎద్దేవా చేశారు. ఈ ర్యాలీ నామినేషన్ ప్రక్రియా లేక విజయోత్సవ ర్యాలీకా, నెలకు మొత్తం మీ కుటుంబ సభ్యులు సంపాదించే జీతం 18లక్షలతో ఈ ర్యాలీ తీశారా.. కేసీఆర్ ఇచ్చిన కోట్ల రూపాయలతోనా అని ప్రశ్నించారు. 30ఏళ్ల రాజకీయ అనుభవం అని చెప్పే కడియం మూడు పర్యాయాలు మంత్రిగా పనిచేశారు. తెలంగాణ ఏర్పడ్డాక డిప్యూటీ సీఎంగా పనిచేశారు. కానీ నియోజకవర్గాలో ఒక ప్రభుత్వ డిగ్రీ కాలేజీకూడా తీసుకరాలేకపోయారని, మూడు సంవత్సరాల కాలంలో ఒకే ఒక్క డీస్సీ వేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు.

## ట్రాక్టర్ బోల్తా - యువకుడు మృతి



ఇల్లెందు రూరల్, ఆగస్టు 25 - (ప్రభాతవార్త):
ఇల్లెందు మండలంలోని సుదిమళ్ల గ్రామ పంచాయతీలో చింతా సుమన్ అనే ట్రాక్టర్ డ్రైవర్ అకస్మాత్తుగా ట్రాక్టర్ బోల్తా పడి ప్రాణాలు కోల్పోవడం జరిగింది. ట్రాక్టర్ నడుపుతున్న సమయంలో ప్రమాదశాత్తు బోల్తా పడటంతో ఈ ప్రమాదం జరిగింది. పోస్టుమార్టం నిమిత్తం ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించడం జరిగింది.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

అన్నపురెడ్డిపల్లి, (ప్రభాతవార్త)
కాంట్రాక్టు టీచర్లను రెగ్యులర్ చేస్తామన్న మాట ప్రకారం ముఖ్యమంత్రి కేసీఆర్ శుక్రవారం ఫైల్ పైసంతకం చేయటాన్ని హర్షిస్తూ మండల కేంద్రం లోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలోని కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు కేసీఆర్‌చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. స్వరాష్ట్రంలోకాంట్రాక్టు పద్ధతిలో ఉన్న



టీచర్లను పర్మినెంటు చేయటం చాలా సంతోషమని, గత 10 సంవత్స రాలుగాఉద్యోగ భద్రత లేకుండా చాలీ చాలని జీతాలతో బ్రతు కులు వెళ్ళదీస్తున్నామని, ముఖ్యమంత్రికి మా కుటుంబాలుఋణపడి ఉంటా యన్నారుఈ కార్యక్రమంలో దయానంద్, పుల్లయ్య, హసన్ పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### మృతుడు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఉన్నం



నేలకొండపల్లి, ఆగస్టు 25 (ప్రభాతవార్త):
నేలకొండపల్లి గ్రామంకు చెందిన మన్నె చిన్న పుల్లయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే శుక్రవారం నేలకొండపల్లి మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మృతుడు చిన్న పుల్లయ్య భౌతికకాయంను సందర్శించి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు చిన్న పుల్లయ్య కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, నాయకులు కొండా కనకప్రసాదు, లింగం యలమంద, గడ్డం లక్ష్మయ్య, గడ్డం చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

### నిబద్ధత కల్గిన సిపిఎం నేత చిన్న పుల్లయ్య



సిపిఎం పార్టీ పట్ల నిబద్ధత, అంకితభావం కల్గిన నాయకుడు మన్నె చిన్న పుల్లయ్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు వెల్లడించారు. చిన్న పుల్లయ్య మృతి సిపిఎం పార్టీకి తీరని లోటని ఆయన చెప్పారు. సిపిఎం పార్టీకి చెందిన మన్నె చిన్న పుల్లయ్య అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. మృతుడు చిన్న పుల్లయ్యకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే మృతుడు చిన్న పుల్లయ్య భౌతికకాయంను శుక్రవారం ఆయన సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వై. విక్రమ్, జిల్లా పార్టీ ఆఫీస్ అకౌంటెంట్ నెల్లూరి వీరబాబు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, రావెళ్ళ అజయ్‌కుమార్, పట్టణ శాఖా కార్యదర్శులు కూచిపూడి శ్రీదేవి, కూరపాటి అప్పారావు, నాయకులు సామాల మల్లిఖార్జునరావు, మన్నె లింగారావు, తెల్లమేకల శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యేచే హరితహారం

తల్లాడ, ఆగస్టు 25, (ప్రభాతవార్త)
తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో శనివారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరవుతున్నారని ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి వెల్లడించారు. మైత్రి వెంచర్లో గల గ్రీన్ బెల్ట్‌నందు మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని ఆమె తెలిపారు.



## అమెరికాలో మంత్రి కేటీఆర్‌కు ఆతిథ్యం ఇచ్చిన నర్సంపేట ఎన్ఆర్ఐ

నర్సంపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త
రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అమెరికా పర్యటనకు వెళ్లగా ఆయనకు నర్సంపేట పట్టణానికి చెందిన ఎన్ఆర్ఐ పిన్నా భాస్కర్ స్వాగతం పలికి సన్మానం చేశారు. మంత్రి కేటీఆర్ అమెరికా వెళ్లినప్పుడు పిన్నా భాస్కర్‌తో పాటు ఆయన స్నేహితులు పలుమార్లు ఆతిథ్యం ఇస్తున్నారు. ఈ సందర్భంగా పిన్నా భాస్కర్ మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి జరుగుతుందని మంత్రికి వివరించినట్లు తెలిపారు. అదేవిధంగా మంత్రి సహకారంతో నర్సంపేట యువతకు స్కిల్‌డెవలప్మెంట్ శిక్షణలు ఇవ్వడం కోసం ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని భాస్కర్ తెలిపారు, గతంలో మంత్రి హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావులకు కూడా పిన్నా భాస్కర్ ఆతిథ్యం ఇచ్చారు. అమెరికాలో ఉన్న ఎన్ఆర్ఐలు తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న అభివృద్ధి గూర్చి ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు.

## పేరు మార్పు

ఖమ్మం జిల్లా సింగరేణి మండలం అప్పాయి గూడెం గ్రామ పంచాయతీ తులసియా తండా గ్రామానికి చెందిన భూక్య హీరాని వాదుక బాషలో ఉన్న పేరును భూక్య రాధ వైఫ్ ఆఫ్ రాములు అనే పేరుగా మార్చడమైనది ఏవైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ పంచాయతీలో తెలుపగలరు.




## రేగుబల్లి గ్రామంలో వైభవంగా శ్రీముత్యాలమ్మ, బొడ్రాయి ప్రతిష్ట

**-రెండు రోజుల పాటు హోమం, పూజాకార్యక్రమాలు నిర్వహించిన వేదపండితులు**

**-అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తజనం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని రేగుబల్లి గ్రామంలో శ్రీముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాలు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గత రెండు రోజులుగా గ్రామంలో హోమాలు, పూజా కార్యక్రమాలను వేదపండితులు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. శుక్రవారంజరిగిన విగ్రహ, బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాలకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శని, ఆదివారాలలో అమ్మవార్లకు బోనాల సమర్పణ, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ చెల్లించి వ్యవసాయ రుణాలు రెన్యూవల్ చేసుకోవాలి

**దుమ్ముగూడెం పీఏసీఎస్ మహాజనలో జమ ఖర్చులు ఆమోదం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మహాజన సభ శుక్రవారం ఆ సంఘ అధ్యక్షుడు కిలిమి ఎల్లారెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సంఘంసమ ఖర్చు 01,04,2023 నుండి 25.08.2023 వరకు మహాసభ ఆమోదించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు కిలిమి ఎల్లారెడ్డి మాట్లాడుతూ .. సంఘంలో ఉన్న సభ్యులు కట్టిన వడ్డీ వివరాలను తెలుసుకుని, వడ్డీ చెల్లించని రైతులు, వడ్డీ చెల్లించి వ్యవసాయ రుణాలను రెన్యువల్ చేసుకోవాలని ఆయన తెలిపారు రుణమాఫీ వచ్చిన రైతులు తిరిగి అప్పు తీసుకోవడానికి కావాల్సిన పత్రాలను కార్యాలయంలో సమర్పించాలని సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు యలమంచి శ్రీనివాస్, బొల్లి చిన్నవెంకటేశ్వర్లు, బొల్లి సూర్యచంద్రరావు, కాల్వ పూర్ణయ్య, పిపోడి వెంకటేష్, పాయం చలపతి, ఉబ్బా భద్రయ్య, అన్నెం శ్రీనివాసరెడ్డి, చాట్ల సరోజినిదేవి, సంఘ సీఈవీ యూ.ముత్తయ్య, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అడుగుతీసి అడుగు పెట్టలేం ..!

**-డబుల్‌బెడ్‌రూం వద్ద అధ్వానంగా అంతర్గత రహదారి**

**-చినుకు పడితే బయటకు రావడానికి భయపడుతున్న డబుల్‌బెడ్‌రూంలో ఉన్న ప్రజలు**

**-మౌళిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

చినుకు పడితే బయట కాలు పెట్టడానికి భయపడుతున్న డబుల్‌బెడ్‌రూంలో నివాసం ఉంటున్న ప్రజల గోడు వినే నాధుడే లేడు. తమ గోడును ఎన్ని సార్లు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని డబుల్‌బెడ్‌రూంలో నివాసం ఉంటున్న ప్రజలు వాపోతున్నారు. దుమ్ముగూడెం గ్రామంలో



ప్రభుత్వం దుమ్ముగూడెం ఉమ్మడి గ్రామపంచాయతీలో ఉన్న నిరుపేదలకు 25 డబుల్‌బెడ్‌రూం ఇండ్లను నిర్మించింది. నిరుపేదలైన 25 కుటుంబాలకు ఆట్టి ఇండ్లను కేటాయించారు. సుమారు రెండు సంవత్సరాలుగా ఆ ఇండ్లల్లో నివాసం ఉంటున్న ప్రజలకు మౌళిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డబుల్‌బెడ్‌రూం వద్ద ఉన్న అంతర్గత రహదారులు, వర్షాకాలంలో బురదమయంగా మారి డబుల్‌బెడ్‌రూంలో నివాసం ఉంటున్న ప్రజలు అడుగు తీసి అడుగు పెట్టలేని పరిస్థితిలో రహదారి తయారైంది. ముఖ్యంగా వర్షాకాలంలో డబుల్‌బెడ్‌రూం ప్రజలు ఆ బురదలోనే నడుస్తూ నానా అవస్థలు పడుతున్నారు. అసలే దుమ్ముగూడెం గ్రామశివారులో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పరిసర ప్రాంతాలు పిచ్చిచెట్లు, ముళ్ళపొదలు ఉండడంతో విషకీటకాలు, పాములు సంచరిస్తుండడంతో బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం గూడునైతే కల్పించారు కానీ, మౌళిక సదుపాయాల కల్పనలో పట్టించుకోవడం లేదని ఆ ఇండ్లలో నివాసం ఉంటున్న ప్రజలు ఆరోపిస్తున్నారు. పిల్లా పాపలతో బిక్కుబిక్కుమంటూ వర్షాకాలం, రాత్రిసమయాల్లో గడవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకుని దుమ్ముగూడెం గ్రామంలో డబుల్‌బెడ్‌రూం ప్రాంతంలో అంతర్గత రహదారుల నిర్మాణాన్ని చేపట్టాలని, త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని వారు అధికారులను వేడుకుంటున్నారు.

## దివ్యాంగులకు పెన్షన్‌లను మంజూరు చేసిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం నియోజకవర్గంలో భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో గల 1823మంది దివ్యాంగులకు నూతన పెన్షన్ విధానం కింద రూ.4వేల పెన్షన్ అందుకోవడానికి అర్హత పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య పాల్గొని అందజేశారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. జూలై 2వ తేదీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రాహుల్‌గాంధీ ఖమ్మం సభలో రూ.4వేలు పెన్షన్ మంజూరు గురించి కాంగ్రెస్ హామీ విడుదల చేసిన సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందనలో భాగంగా నేడు దివ్యాంగులకు రూ.4వేల పెన్షన్ మంజూరు చేస్తుందన్న విషయం అందరూ గమనించాలని, గత నాలుగు రోజులుగా అంగవైకల్యం కలిగిన లబ్ధిదారులకు ఎవరికి నూతన పెన్షన్ అనేది తెలంగాణ రాష్ట్రంలో మంజూరు కాలేదని, దివ్యాంగుల అభ్యర్థులకు అందించేటటువంటి రుణ సదుపాయం కూడా నియోజకవర్గానికి 10 మించకుండా ఇస్తున్నటువంటి ఈ ప్రభుత్వాన్ని ప్రజలు స్వీకరించే పరిస్థితి లేదని ఎద్దేవా ఏశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, అడబాల వెంకటేశ్వరరావు, బలుసు సతీష్, సరెళ్ళ వెంకటేష్, ఎడారి ప్రదీప్, సుధీర్, సరిత, జయ, రూప, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు నివారించి రహదారి మరమ్మత్తులు చేపట్టాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని భద్రాచలం – ప్రధాన రహదారి మరమ్మత్తులను చేపట్టి రోడ్డు ప్రమాదాలను నివారించాలని బహుజన్ సమాజ్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు కంచర్ల సింహాద్రి ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. గురువారం నర్సాపురం గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నర్సాపురం గ్రామానికి చెందిన రూనీస్స రాణి అనే మహిళ మృతిచెందిన సంఘటన జరిగింది. మృతదహాన్ని బీఎస్పీ నాయులు శుక్రవారం సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కంచర్ల సింహాద్రి మాట్లాడుతూ .. అధిక లోడ్‌తో నిత్యం వందలాది ఇసుక లారీలు తిరగడం వల్ల రహదారి మరమ్మత్తులకు గురైందని, గుంతలను తప్పించే క్రమంలో ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ఆగష్టు నెలలో మూడు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని ఆయన అన్నారు.

## నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచాలి

**-పిఆర్‌సి కమిటీని నియమించి, ఐఆర్‌ను ప్రకటించాలి**

**-బదిలీలు పదోన్నతుల షెడ్యూలును వెంటనే విడుదల చేయాలి**

**-యుఎస్‌పిసి డిమాండ్**

భద్రాచలం, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం పిఎఫ్ఆర్‌డిఏ బిల్లును పార్లమెంటులో ఆమోదించడం ద్వారా జాతీయ పెన్షన్ విధానం, కాంట్రిబ్యూటరీ కుటుంబాల సామాజిక భద్రతకు ముప్పుగా మారిందని, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ మినహా మరో ప్రత్యాం లేదని దేశ వ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు ముక్తకంఠంతో నినదిస్తున్నారని, తక్షణమే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ, తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు పి.నాగిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక శ్రీ నన్నపనేని మోహన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుర్రాజుల గుట్ట భద్రాచలంలో జరిగిన విలేఖరుల సమావేశంలోనూ, సన్నాహక సదస్సులో పి.నాగిరెడ్డి మాట్లాడుతూ.. గత పిఆర్సీలో 22 నెలల ఆర్థిక ప్రయోజనం నష్టపోయామని, పూర్తిగా ముగిసినందున వెంటనే రెండో వేతన సవరణ సంఘం నియామకం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోర్టు వివాదాలతో ఉన్న బదిలీల కేసును వెంటనే పరిష్కరింపజేసి బదిలీలు పదోన్నతులు షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, అన్ని యాజమాన్యాల విద్యాసంస్థలలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులకు హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్పీసీ, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు బి.రాజు, యూఎస్పీసీ, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు సోమయ్య, యూఎస్పీసీ, బహుజన టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు వేణు, యుఎస్పిసి తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు మునిగడప రామాచారి, ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా నాయకులు బి.జయబాబు, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా నాయకులు బి.కిషోర్ సింగ్, మురళీ మోహన్, ఎస్‌టిఎఫ్ నాయకులు పాపారావు, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం నాయకులు ప్రతాప్ సింగ్, తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా నాయకులు తాటి సత్తిబాబు, జిల్లా కౌన్సిలర్ ముత్తమ్మ, వివిధ మండలాల బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గోవిందరాజుల స్వామి ఆలయ భూములపై సర్వే

## పాల్గొన్న హైకోర్టు అడ్వకేట్ కమీషనర్, దేవాదాయశాఖ అధికారులు

ప్రభాతవార్త– పోచమ్మమైదాన్: చరిత్రకు నిలయమైన ఓరుగల్లు నగరంలో గోవిందాద్రి కొండపై స్వయంభూవుగా వెలసిన శ్రీదేవి భూదేవి నీలాదేవి సతీ సమేతుడైన శ్రీగోవిందరాజుల గుట్ట చుట్టు ఉన్న ఆలయ భుములైన 15/1, 15/2 సర్వే నెంబర్‌లకు సంబంధించిన భూముల సర్వే నిర్వహించుటకు స్వయంగా దేవేదాయ ధర్మాదాయ శాఖ డిసి శ్రీకాంత్‌రావు, ఏసీ రామాల సునీత, ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ వై.రత్నాయక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏడీ దేవరాజ్,. ఆర్డీవో భుజంగరావు, సర్వేయర్, ఎంఆర్వో సందీప్, సర్వేయర్. ఈడీ అనిల్ సర్వేయర్‌లతో కలిసి 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్‌కుమార్, చింతాకుల సునీల్‌లతో పాటు పాలకమండలి చైర్మన్ సోమరాజు సత్యనారాయణ సభ్యులు, అడ్వకేట్ చకిలం ఉపేందర్, గోవిందరాజస్వామి ఆలయ వంశపారంపర్య ప్రధాన అర్చకులు శ్రీవరయోగుల శ్రీనివాసస్వామిలతో పాటు స్థానిక వాడపుర ప్రముఖులు శ్రీబాష్పాక సదానందం, ఇప్ప అధినారాయణ, వర్షిశ్రీనివాస్, ఇనుగాల శరత్, పొలిపాక రమేష్, పరిషవంశి, చిమ్మాల సాగర్‌లతో పాటు పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు ఈ సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైకోర్టు అడ్వకేట్ కమీషనర్ రవీందర్‌రెడ్డి ప్రస్తుతం ప్రాథమిక విచారణ జరిపి గోవిందరాజుల గుట్ట చుట్టూ గల భూములలలో 15/1, 15/2 చేపట్టిన సర్వేను అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడం జరిగిందని తదుపరి మరోసారి ఈ సర్వే క్షేత్రస్థాయిలో నిర్వహించి నివేదికను ప్రభుత్వానికి ఇవ్వగలమని దేవాదాయ శాఖ అధిఆకరులు తెలిపారు.





# ఓటరు జాబితాలో పౌరులు తమ పేర్లను నమోదు చేయాలి..

## నేడు,రేపు, సెప్టెంబర్ 3,4తేదీల్లో పోలీంగ్ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు

## అక్టోబర్ 1, 2023నాటికి 18సంవత్సరాలు నిండిన వారు నమోదు చేసుకోవాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

జిల్లాలో అక్టోబర్ 1, 2023నాటికి 18సంవత్సరాలు నిండిన పౌరులు తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. రెండవ విడత ఓటర్ల జాబితా సంక్షిప్తత సవరణ కార్యక్రమం చేపట్టుటకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, ఆగష్టు 21న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేశామని, సెప్టెంబర్ 19నాటికి అభ్యంతరాలు, నూతన దరఖాస్తులను స్వీకరిస్తామని, సెప్టెంబర్ 28లోపు పరిష్కరించి తుది ఓటరు జాబితా అక్టోబర్ 4న విడుదల చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఆగష్టు 26, 27, సెప్టెంబర్3,4తేదీల్లో ప్రతి పోలీంగ్ కేంద్రం వద్ద ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక క్యాంపు నిర్వహించే సమయంలో సంబంధిత పోలీంగ్ కేంద్రాల వద్ద ఓటరు జాబితాలో అందుబాటులో ఉంటారని, అక్టోబర్ 1, 2023నాటికి 18సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేయాలని కలెక్టర్ కోరారు. ప్రజలు ప్రత్యేక క్యాంపులను వినియోగిస్తూ తమ పేర్లు ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ ప్రకటనలో కోరారు.



# మౌంట్ ఎల్బర్న్ పర్వతాన్ని అధిరోహించిన వివేక్

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందన




ములుగు, ఆగస్టు 25, ప్రభాతవార్త : ములుగు జిల్లా మంగపేట మండలం వాడాగూడేనికి చెందిన టెక్ మహేంద్ర ఉద్యోగి వాసం వివేక్ కుమార్ యూరప్‌లో అత్యధిక ఎత్తయిన మౌంట్ ఎల్బర్న్ పర్వతాన్ని అధిరోహించారు. రష్యా, జార్జియా సరిహద్దుల్లో ఉండేఈ పర్వతం సముద్ర మట్టానికి సుమారు 5,642 మీటర్లు ఎత్తులో ఉంటుంది. ఇది ప్రపంచంలోని 10వ అత్యంత ప్రముఖ శిఖరంగా పేరుగాంచింది. ఐరోపా, ఆసియా దేశాల్లోనే అత్యధిక ఎత్తులో ఉండే అగ్నిపర్వతం ఈ శిఖరంపై ఉంటుంది. పంద్రాగస్టు రోజున వివేక్ ఈ పర్వతాన్ని అధిరోహించి భారత జాతీయ జెండాను, తెలంగాణ మ్యాప్ ప్రదర్శించిన వాసం వివేక్ కుమార్‌ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ పాలకవర్గ సభ్యులు శ్రీనివాస్ రావు, ప్రసాద్ రావు, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా సభ్యులు కొట్టె రాజిరెడ్డి, బండి ఈశ్వర్, శ్రమశక్తి అవార్డు గ్రహీత కుసుమ శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# కురవి ఆలయంలో ఎస్పి దంపతుల పూజలు

కురవి, ఆగస్టు25, ప్రభాతవార్త

భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారిని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ శ్రావణశుక్రవారం సందర్భంగా సతీసమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎస్పి దంపతులకు ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్పి దంపతులను సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్, పెనుగొండ రమేష్, శ్రీనివాసులు, తాటికోండ పుణ్యమూర్తి, దూసకంటి విజయ్‌కుమార్, సోమయాజుల రవితేజశర్మ, మడికొండ విజయ్, అభిలాష్, శివుడు, ఆలయ సిబ్బంది రవి తదితరులు పాల్గొన్నారు. కాగా శ్రావణశుక్రవారం కావడంతో ఆలయంలో భక్తులు కిటకిటలాడారు. ఆలయానికి మహిళలు పెద్దఎత్తున



చేరుకొని వ్రతాలు నిర్వహించుకొని బందువులకు వాయినాలు ఇచ్చుకున్నారు.




# ఆళ్లపాడులో ఫ్రైడే.. డ్రైడే..

ప్రభాతవార్త బోనకల్ 25



మండల పరిధిలోని ఆళ్లపాడులో శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించారు. డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది గ్రామంలోని ప్రతి ఇల్లు పరిశీలించారు. కాలువలు, ఇంటిలోపల ఉన్న పాతటైర్లు, కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ డబ్బాలు, రోళ్లు, నీటిగుంటలు, పాత కవరుల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. గర్భిణుల ఇంటి వదనదకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని సలహాలు, సూచనలు తెలియజేశారు. సర్పంచ్ మర్రి తిరుపతిరావు పాల్గొని దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటి లోపల వాడుకున్న నీరు ఇంకుడు గుంతల్లోకి పోయే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. డివాటరింగ్ పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఆరోగ్య సిబ్బందిని తిరుపతిరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సూపర్ వైజర్ దానయ్య, ఎఎన్ఎం తిరుపతమ్మ, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

# రేషన్‌డీలర్ల సంఘం కమిటీ ఎన్నిక

ప్రభాతవార్త బోనకల్ ఆగష్టు 25



మండల రేషన్ డీలర్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక స్థానిక తాహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. కమిటీ జాయింట్ సెక్రటరీ సుంకర రామారావు, జల్లా ఉపాధ్యక్షులు బంధం అచ్చయ్య సమక్షంలో కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా రాపల్లి గ్రామ డీలర్ తోట లింగయ్య, కార్యదర్శిగా తూటికుంట్ల డీలర్ మెరుగు గోపిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# విద్యా విభాగ పరిశోధనపై నవీన్‌కు డాక్టర్‌రేట్

ప్రభాతవార్త బోనకల్ ఆగష్టు 25



మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన నవీన్‌కు డాక్టరేట్ దక్కింది. ఎడ్యుకేషనల్ ఇంటివేటివ్స్ క్యారీడ్ అవుట్ ఆఫ్ బై ఐటిడిఎ భద్రాచలం ఎ స్టడీ అనే అంశంపై నవీన్‌కు డాక్టరేట్ దక్కింది. ప్రొఫెసర్ గంటా రమేష్ పర్యవేక్షణలో నవీన్ పిహెచ్‌డి పూర్తి చేశారు. ఈ సందర్భంగా నవీన్‌ను పలువురు అభినందించారు. ప్రాథమిక విద్యను బ్రాహ్మణపల్లిలో, ఉన్నత విద్యను సిరిపురం, మధిర, వైరా, తర్వాత కాకతీయ యూనివర్శిటీలో పిజి పూర్తి చేశారు. భద్రాచలం ఐటిడిఎ పరిధిలోని ఉపాధ్యాయ శిక్షణా సంస్థలో నవీన్ పని చేస్తున్నాడు.

# చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ చర్చావేదిక

ప్రభాతవార్త బోనకల్ ఆగష్టు 25



మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం చర్చావేదిక నిర్వహించారు. సర్పంచ్ మర్రి తిరుపతిరావు అధ్యక్షతన చర్చలో చైల్డ్ రైట్స్ సంస్థ రీజనల్ డైరెక్టర్ జాన్ రాబర్ట్ మాట్లాడుతూ బాలల పరిరక్షణ, బాల్య వివాహాలు పట్ల, బడి మానేసిన పిల్లలకు విద్య పట్ల అవగాహన కల్పిస్తున్న గ్రామకమిటీ సభ్యలను అభినందించారు. మేనేజర్ చెన్నయ్య, డైరెక్టర్, విజయ్‌లు మాట్లాడుతూ సంస్థ వారు కమిటీ ఎలా ఉండాలి అని అవగాహన కల్పిస్తున్న గ్రామ కమిటీని అభినందించారు. ప్రతి ఒక్కరూ చేస్తున్న అభివృద్ధి కమిటీ పనితీరుతో సంస్థ మెరుగు పరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సురేస్, చైల్డ్ వర్కర్ నర్సమ్మ, సంస్థ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, పాస్టర్ ఆర్ఎంపి, డ్వాక్రా విఓ, పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




## తనకు టిక్కెట్ ఇవ్వాలని ఊకంటి ధరఖాస్తు

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 25 - ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఊకంటి గోపాలరావు హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కొత్తగూడెం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ కోసం ధరఖాస్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే టిక్కెట్ తనకు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ నాగ సీతారాములు, ఆళ్ల మురళి, తూము చౌదరి, ఆకునూరి కనకరాజు, నాగేంద్ర త్రివేదిలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన క్రెడిట్ సొసైటీ కార్యవర్గం

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 25 - ప్రభాతవార్త:*



సింగరేణి సంస్థలో భాగమైన కార్పోరేట్‌లోని ఎస్అండ్‌పీసీ క్రెడిట్ సొసైటీ ఎన్నిక ఈ నెల 24వ తేదీన జరిగింది. ప్యానల్‌లో 7 స్థానాలకు 14 మంది పోటీ చేయడం జరిగింది. నలుగురు జనరల్ స్థానాలు, 2 మహిళలు, 1 ఎస్సీ అండ్ ఎస్టీ కోటాలో పోటీ చేశారు. ప్యానల్‌లో పోటీ చేసిన ఏడుగురు భారీ మెజార్టీతో గెలిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును వారు మర్యాద పూర్వకంగా కలిశారు. నక్కా వెంకటరమణ, బందెల విజేందర్, మోరె రమేష్‌కుమార్, పాపట్ల నాగిరెడ్డి, మీసాల శ్రీనివాస్, లక్ష్మీ నర్సమ్మ, రేష్మలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, ఏరియా, కార్పోరేట్ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, సోమిరెడినడ,చ కూసన వీరభద్రం, జేబీ మోహన్, కొండ స్వామిలు పాల్గొన్నారు.

## 'కొత్తగూడెం' స్థానానికి హస్తంలో కుమ్ములాట

*కొత్తగూడెం, ఆగస్టు 25 - ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ నుంచి కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి చాలా మంది పోటీ పడుతున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాట మొదలైనట్లు అవగతమవుతోంది. కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు పలువురు ధరఖాస్తులను అందజేశారు. ధరఖాస్తు చేసుకున్న వారిలో లక్కినేని సురేందర్‌రావు, నాగా సీతారాములు, ఊకంటి గోపాలరావు, తూము చౌదరి, నాగేంద్ర త్రివేదిలు ఉన్నారు. వీరు ధరఖాస్తు ఫారాలతో పాటు రూ.50 వేలు డీడీని గాంధీభవన్‌లో సమర్పించారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులుగా ముద్రపడ్డ వీరంతా ఒకేసారి ధరఖాస్తు చేయడంతో నియోజకవర్గంలో చర్చనీయాంశమైంది.

## నేడు కోటివృక్షార్చనలో మొక్కలు నాటనున్న కలెక్టర్

*కొత్తగూడెం, ఆగస్టు 25 - ప్రభాతవార్త:*

కోటి వృక్షార్చనలో భాగంగా శనివారం జరిగే కార్యక్రమంలో కలెక్టర్ ప్రియాంక ఆల పాల్గొని మొక్కలు నాటనున్నారు. జిల్లా కేంద్రం సమీపంలోని లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో ఉన్న శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఈ కోటి వృక్షార్చన కార్యక్రమం జరగనుందని,

## కోకాపేట్‌లోపేరిక కుల ఆత్మగౌరవ భవన భూమిపూజ పోస్టర్లు విడుదల

*సుజాతనగర్, ఆగస్టు 25 - ప్రభాతవార్త:*



మండలంలోని నాయకులగూడెం గ్రామంలో అభయాంజనేయస్వామి సన్నిధిలోరాష్ట్ర పెరిక సంఘం సభ్యులచే ఈ పోస్టర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్ర పెరిక సంఘం అసోసియేట్ అధ్యక్షుడు సుంకరి ఆనంద్, బందు శ్రీధర్‌బాబు, గజవెల్లి సత్యనారాయణ, సోమిశెట్టి రాధశేఖర్‌లు ఘనంగా శాలువ కప్పి సన్మానించారు. సొసైటీ అధ్యక్షుడు మండె వీరహనమంతరావు, పెరిక సంఘం పెద్దలు కొమారి ఎలకొండయ్య, బాలు లక్ష్మీనారాయణ, మండే నాగేశ్వరరావు, చల్ది రవి, చింతాల నరసింహారావు, కొమారి రవీందర్, బాలు భద్రరావు, బాలు రామయ్య, కొమారి హనుమంతరావు, కొమారి కృష్ణ, బాలు వెంకటేశ్వర్లు, గూని నాగచందర్, వడుగు నరసింహారావు, మండే వెంకట్ రాములు, దండు నాగేశ్వరరావు, మండే అనంతరాములు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వరదబాధితుల గుడిసెల కూల్చివేతకు ఖండన

*ములకలపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త :*




చర్ల మండల కేంద్రంలో సర్వేనెంబరు 117 భూమిలో జరుగుతున్న వరద బాధితుల ఇంటి జాగాల కోసం పోరాటం చేస్తున్న వారి గుడిసెల కూల్చివేతను ఖండిస్తున్నట్లు ములకలపల్లి సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు తెలిపారు. శుక్రవారం ములకలపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కల్లూరి కిషోర్ మాట్లాడుతూ వరద బాధితులకు తమ పూర్తి మద్దతు ఉంటుందని, వారి గుడిసెలను కూల్చివేయడం హేయనీయమన్నారు. చర్ల మండలంలో వరదబాధితులు చేస్తున్న పోరాటం న్యాయమైనదని, ఆక్రమణదారులకు సహకరించే అధికారులు పేదలకు ఎందుకు సహకరించడంలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు వారి పరిస్థితి అర్థం చేసుకుని వరద బాధితులను ఆదుకోవాలని, లేకపోతే ప్రజాపంథా పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి సంయుక్త మండలాల కార్యదర్శి కొర్సా రామకృష్ణ, పాత గంగారం ఎంపీటీసీ మడకం విజయ, రైతుసంఘం పాల్వంచ డివిజన్ కార్యదర్శి నకిరికంటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి ఎర్రగొర్ల రామారావు పాల్గొన్నారు.

## యాదవులను మోసం చేస్తున్న కేసీఆర్

*ములకలపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త :*



యాదవులను సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నారని యాదవ సంఘ నాయకులు ఆరోపించారు. ములకలపల్లి పశువైద్యశాల వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం యాదవుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన గొర్రెల పంపిణీ పథకం బూటకమన్నారు. గత ఏడాది ఆగస్టులో గొర్రెల కోసం వడ్డీకి అప్పుతెచ్చి డీడీలు తీసి నేటికి ఏడాది కావస్తున్నా ఇంతవరకు గొర్రెలు అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయాన్ని ఎమ్మెల్యే మెచ్చా దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనంలేదని, మరో రెండు నెలల్లో ఎన్నికల కోడ్ రానుందని ఈలోగా గొర్రెలు పంపిణీ చేయకపోతే యాదవ సోదరులంతా కలిసి ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం పశువైద్యాధికారికి అందజేశారు. యాదవ సంఘ నాయకులు గుంట్రు సాయి, సాయిల కృష్ణ, ముళ్లపూడి వీరయ్య, వరికుటి తిరుపతిరావు, మెంతుల కృష్ణ, ఎర్రగొర్ల చిన్నబ్బాయి, ముత్యాలరావు, శ్రీను, చంటి, రాంబాబు పాల్గొన్నారు.

## అదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

### అడిషనల్ కలెక్టర్ డేవిడ్

*నర్సింహులపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త*



ప్రతి గ్రామాలను అదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అధికారులు,గ్రామపంచాయతీ పాలకవర్గం కృషి చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ డెవిడ్ అన్నారు.శుక్రవారం మండలంలోని వస్రాం తండ,జగ్గు తండ,నర్సింగపురం బంజర,పడమటిగూడెం,కొమ్ములవంచ గ్రామపంచాయతీ పరిధిలోని పలు గ్రామాభివృద్ధి పనులను పరిశీలించి సంతృప్తం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సీతారాం నాయక్, హోలీ నాయక్,వెంకటేశ్వర్లు,పంచాయతీ కార్యదర్శులు మద్ది వినోద్‌కుమార్,సాత్వీక్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి పేదలకు వరం

### ఎంపిపి ఈదురు రాజేశ్వరి

*పెద్దవంగర, ఆగస్టు 25, ప్రభాతవార్త*



రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదలకు వరంలాంటివని ఎంపిపి ఈదురు రాజేశ్వరి అన్నారు. శుక్రవారం మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో మంజూరైన చెక్కులను సర్పంచ్ రావుల శ్రీనివాస్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్యలతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ పాలనలో అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బిఆర్‌ఎస్‌పార్టీని అగ్రస్థానంలో నిలబెడుతాయని అన్నారు. అదేవిధంగా గ్రామానికి చెందిన పెండోట సోమయ్యకు సిఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.27,500 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లస్కర్, గ్రామపార్టీ అధ్యక్షుడు కొల్లూరి రమేష్, మొగులగాని హరీష్, వల్లపు పరమేష్, ఆవుల సోమన్న, ఆవుల వసంత, కొమురెల్లి, లబ్ధిదారులు మొగులగాని నిర్మల, వల్లపు కవిత, శోభ, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు

*ఇనుగుర్తి, ఆగస్టు 25, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఈ నెల 28న ఉదయం 10గంటల నుండి సాయింత్రం 4గంటల వరకు ఇంటర్ స్పాట్ అడ్మిషన్లకు కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ విజయలలిత తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....మొదటి సంవత్సరం సిఈసిలో బిసి..2,ఎచ్ఈసిలో ఎస్సీ 24,బిసి 03,ఓసి 01 సీటు అందుబాటులో ఉన్నాయని ఆసక్తి కలిగిన విద్యార్థులు తమతమ ఓరిజనల్ సర్టిఫికేట్లతో హాజరుకావాలని సూచించారు.

## కేయూ దూరవిద్య డిగ్రీ పరీక్షలలో 44మంది డిబార్

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 25 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్శిటీ పరిధిలో జరుగుతున్న దూరవిద్య డిగ్రీ మూడవ సంవత్సరం వార్షిక పరీక్షలలో శుక్రవారం 44మంది విద్యార్థులను డిబార్ చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో నిర్మల్ ప్రభుత్వ డిగి కాలేజీ పరీక్షాకేంద్రం నుంచి 40మంది, నల్గొండ ఎన్‌జీ కాలేజీ పరీక్షా కేంద్రంలో నలుగురు ఉన్నట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ తెలిపారు. వీరిపై నిబంధనల ప్రకారం చరనయలు ఉంటాని వారు తెలిపారు.

## ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి: ట్రాఫిక్ ఎస్సై

చుంచుపల్లి, ఆగష్టు 25 - ప్రభాతవార్త:



ట్రాఫిక్ నియమాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై నరేష్ అన్నారు. శుక్రవారం రుద్రంపూర్ పాలిటెక్నిక్ కాలేజీలో ట్రాఫిక్ ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చదివే వయస్సు లోనే ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఎంతో అవసరమన్నారు. లైసెన్స్ లేకుండా, ట్రిపుల్ రైడింగ్, రాంగ్‌రూట్‌లో డ్రైవింగ్‌లు చేయడం వల్ల వారికే కాకుండా ఇతరులకు ప్రమాదకరంగా మారుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై 2 మదార్, ఏఎస్సై రఫీ, కానిస్టేబుల్ అహ్మద్, హనుమంతరావు, కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## అల్లు అర్జున్‌కు జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డు రావడం పట్ల సంబురాలు

లక్ష్మీదేవిపల్లి, ఆగష్టు 25 - ప్రభాతవార్త:



69 సంవత్సరాల తెలుగు సినిమా చరిత్రని తిరగరాసిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు జాతీయ ఉత్తతమ నటుడుగా అవార్డు రావడం పట్ల సంబురాలు జరుపుకున్నారు. తెలుగు జాతికి, సినిమా ఇండస్ట్రీకి గర్వకారణం అని, ఇంకా ఎన్నో అవార్డులు రావాలని, ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అదిరోహించాలని అన్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావుతో కేక్ కట్ చేయించారు.

## ఘనంగా వరమహాలక్ష్మీ వ్రతం

లక్ష్మీదేవిపల్లి, ఆగష్టు 25 - ప్రభాతవార్త:



శ్రావణమాసం రెండో శుక్రవారం అంగరంగ వైభవంగా వర మహాలక్ష్మీ వ్రతం జరుపుకున్నారు. జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలు కొల్లు పద్మ ఆధ్వర్యంలో శ్రీనగర్‌లోని ఆమె నివాసంలో వ్రతం చేసుకున్నారు. నిండు నూరేళ్ళ పసుపు కుంకుమలతో పిల్లా పాపలతో ఉంటామని తెల్లవారు జామున లేచి తలస్నానాలు ఆలచరించి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఈ వ్రతం జరుపుకున్నారు. ప్రత్యేక ప్రసాదాలు తయారు చేశారు. ఈ పూజలో మారబోయిన పద్మ, అనిత, అశ్విని, జయమ్మ, మీనాక్షి, కుమారి, శైలజ, లావణ్య, మమత, సరళ, శారద పాల్గొన్నారు.

## తనకు అవకాశం కల్పించాలని వినతి

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 25 - ప్రభాతవార్త:



హైదరాబాద్ గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఇల్లెందు నియోజకవర్గం అసెంబ్లీ స్థానం, తెలంగాణ రాష్ట్రంలోని వేరే ఏ నియోజకవర్గం నుంచి అయినా తనను ఎంపిక చేయాలని జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు నామోదర్ నాయక్ ఆంగోత్ కోరారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందించారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న తనకు ఈసారి అవకాశం కల్పించి ఆదుకోవాలని అన్నారు.

## విఘ్నేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక కుంకుమార్చనలు

కొత్తగూడెం టౌన్ ఆగష్టు 25 - ప్రభాతవార్త:



శ్రావణమాసం సందర్భంగా స్థానిక గణేష్ టెంపుల్ ఆవరణలో శ్రీస్వర్ణ దుర్గ అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ నెల 17 నుంచి వచ్చే నెల 15వ తేదీ వరకు నెల రోజుల పాటు ప్రతీరోజు విశేష లలితా సహస్రనామ కుంకుమార్చలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో సులోచన తెలిపారు. పూజల్లో పాల్గొనే భక్తులు రూ.520 చెల్లించి తమ పేర్లు, గోత్రనామార్చనలు నమోదు చేసుకోవాలని అన్నారు.

## కొత్తగూడెం టిక్కెట్ తనకే ఇవ్వాలని తోట దేవీప్రసన్న వినతి

కొత్తగూడెం, ఆగష్టు 25 - ప్రభాతవార్త:



కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గం టిక్కెట్ తనకే ఇవ్వాలని హైదరాబాద్ గాంధీభవన్‌లో పీసీసీ సెక్రటరీ కుమారస్వామికి శుక్రవారం మహిళా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న కోరారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, ఆముదాల, తోట జయకృష్ణ, నవీన్ ధార, రేగ సుధీర్‌రెడ్డి, హరిబాబు, లాలు తదితరులు పాల్గొన్నారు.

## పడిపోయిన సెల్‌ఫోన్‌ను తిరిగి అప్పగించిన పోలీసులు

కొత్తగూడెం క్రైం, ఆగష్టు 25 - ప్రభాతవార్త:



రామవరం ప్రాంతానికి చెందిన రమణ అనే మహిళ చిన్నబజార్‌లో తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నారు. ఆ సెల్‌ఫోన్ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్న హెచ్‌జీ బీవీఎస్ రాజుకు దొరికింది. దీంతో ఆ ఫోన్‌ను త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి పోగొట్టుకున్న మహిళకు అందించారు. కానిస్టేబుల్ రాజును త్రీటౌన్ సీఐ అభినందించారు.

## పాఠశాలలో చంద్రయాన్3 సంబురాలు

పాల్వంచ, ఆగష్టు 25 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు చంద్రయా న్3 విజయవంతంగా ఆగస్టు 23న చంద్రునిపై అడుగిడిన సందర్భంగా విజయోత్సవ సంబు రాలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ శాస్త్రవేత్తల కృషిని కొనియాడుతూ విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ నాగేశ్వరరావు, సీ ఇంచార్జి నాగబాబు, ప్రైమరీ ఇంచార్జ వర్ధిని, ప్రీ ప్రైమరీ ఇంచార్జి శిరీష పాల్గొన్నారు.




## మణుగూరు రైల్వే స్టేషన్ 1వ ప్లాట్‌ఫారంపై వ్యక్తి మృతి

కొత్తగూడెం క్రైం, ఆగష్టు 25 - ప్రభాతవార్త:



ఒక గుర్తు తెలియని పురుషుడు వయస్సు (55-60) మణుగూరు రైల్వే స్టేషన్ 1వ ప్లాట్‌ఫారంపైన అశ్వాపురం వైపు చివరన అనారోగ్య సమస్యతో సహజ మరణం పొంది చనిపోయాడు. మృతుని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేవు. మృతుడు బ్లూ రంగు ఫుల్ షర్ట్, దానిపై అడ్డవు తెల్లని గీతల డిజైన్ ఉందని, గోధుమరంగు లుంగీ, ఎరుపు రంగు టవల్ ధరించి ఉన్నాడు. మృతుని కుడి చెక్కికి స్టీల్ కడియం, రెండు చేతుల చివరి ఉంగరం వేళ్ళకు పంచలోహ ఉంగరములు ఉన్నాయి. మృతుడు బిక్షాటన చేసే యాచకునివలే పైకి కనిపిస్తున్నాడు. మృతదేహాన్ని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో భద్రపర్చారు. వివరాలు తెలిసిన వారు భద్రాచలం రోడ్ రైల్వే ఎస్సై కే.శ్రీకాంత్, జీఆర్‌పీ కానిస్టేబుల్ అశోక్‌లు 9989025481, 8712658600 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## బీఆర్ఎస్‌లో చేరిన వారిని ఆహ్వానించిన ఎమ్మెల్యే వనమా

చుంచుపల్లి, ఆగష్టు 25 - ప్రభాతవార్త:



మండలంలోని పెనగడప గ్రామానికి చెందిన దుర్గా నాయకత్వంలో 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర్లరావు సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరికలు జరిగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు కరుణాకర్, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్ నాయక్, రామన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిద్యాపీఠంలో గోవా ఎమ్మెల్యే పూజలు

కొత్తగూడెం మున్సిపాలిటీ, ఆగష్టు 25 - ప్రభాతవార్త:

కొత్తగూడెంలోని శ్రీ శంకరాచార్య శ్రీవిద్యాపీఠంలో గోవా ఎమ్మెల్యే సంకల్ప్ అమోంకర్ ప్రత్యేక పూజలు చేశారు. పీఠంలోని త్రిపుర సుందరీ దేవీ మాతను దర్శించుకున్నారు. శంకరమఠం గురువు అయిన డాక్టర్ కొచ్చర్ల సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వారాహి పూజ నిర్వహించుకొని ఆశీర్వచనం తీసుకున్నారు.



# వైద్యవిద్యలో మంచిపేరు ప్రఖ్యాతలు సాధించాలి

**మెడికల్ కాలేజీని తనిఖీ చేసిన**

**కలెక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 25 - ప్రభాతవార్త:**

వైద్య విద్యలో మంచిపేరు ప్రఖ్యాతలు సాధించి జిల్లాకు తద్వారా మన రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల వైద్య విద్యార్థులకు సూచించారు. శుక్రవారం వైద్య కళాశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే వైద్య విద్యను ఎన్నుకున్నారని అభినందించారు. విద్యార్థులు పట్టుదలతో ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలను



అదిరోహించాలని అన్నారు. విద్యార్థులు డిసెక్షన్ చేస్తున్న అనాటమీ ల్యాబ్ పరిశీలించారు.



కళాశాల పచ్చని చెట్లతో ఆహ్లాదకరంగా ఉండాలని, ఖాళీగా ఉన్న స్థలంలో విరివిగా చెట్లు నాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణ్‌రావు, ఆర్‌అండ్‌బీ ఈఈ భీమ్లా, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనీల్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బీ డీఈ మురళి, తహసీల్దార్ నాగరాజులు పాల్గొన్నారు.

## క్యాజువల్ వర్కర్లకు సంబంధించిన ఏరియర్స్ పేమెంట్ చేయాలి

**కొత్తగూడెం, ఆగస్టు 25 - ప్రభాతవార్త:**



సింగరేణి కార్పోరేట్‌లో పని చేస్తున్న క్యాజువల్ వర్కర్లకు 1.4. 2021కి సంబంధించిన ఏరియర్స్ పేమెంట్‌ను వెంటనే చెల్లించాలని జీఎం సివిల్, జీఎం ఎఫ్అండ్‌ఏలకు ఏబీకేఎంఎస్ బీఎంఎస్ కార్పోరేట్ ఉపాధ్యక్షుడు జీవీ కృష్ణారెడ్డి, కార్యదర్శి ఊట్ల గణేష్‌లు తెలిపారు. సింగరేణిలోని వివిధ డిపార్ట్ మెంట్‌లలో పనిచేస్తున్న క్యాజువల్ వర్కర్ల జీతభత్యాలు మినిమం వేజస్‌యాక్టును అనుసరించి కాంట్రాక్టర్ ద్వారా పేమెంట్ జరుగుతున్నా విషయం విధితమే. ప్రస్తుతం అమలులో ఉన్న క్యాజువల్ లేబర్ సప్లై కాంట్రాక్టులలో పనిచేస్తున్న క్యాజువల్ వర్కర్లకు జీతం, బోనస్ కలిపి పేమెంట్ జరుగుతుందని, జీతాలు పెరిగినప్పుడు గల వ్యత్యాసంను కూడా అధికారులు కృషితో ఎరియర్ల రూపంలో ఎప్పటికప్పుడు చెల్లింపులు జరుపుతున్నారని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సీఎంఓవర్సీస్ స్కాలర్‌షిప్పుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 25 - ప్రభాతవార్త:**

విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించే మైనార్టీ (ముస్లీం, క్రిస్టియన్, సిక్కులు, జైనులు, బౌద్ధలు, పార్శీలు) విద్యార్థులకు ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకానికి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. ఈ పథకానికి పోస్టు గ్రాడ్యుయేషన్ వైద్య విద్యలో పీజీ కోరునసల్లో విదేశీ యూనివర్సిటీల్లో అడ్మీషన్ పొంది ఉండాలని చెప్పారు. అర్హతల కలిగిన విద్యార్థులు ధృవ పత్రాలతో ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. ఈ నెల 22వ తేదీ నుంచి వచ్చేనెల 21వ తేదీ వరకు అవకాశం ఉన్నందున అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని, ఎంపికైన వారికి రూ.20 లక్షలతో పాటు విమాన ప్రయాణ ఖర్చుల నిమిత్తం రూ.60 వేలు అందజేస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**- వైద్య శిబిరాన్ని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో డాక్టర్ శిరీష**

**చంద్రుగొండ, ఆగస్టు 25 - ప్రభాతవార్త:**

ప్రస్తుత వర్షాకాలం సీజన్‌లో ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దీనివల్ల అంటురోగాలు ప్రబలే అవకాశం ఉండదని డీఎంహెచ్‌వో డాక్టర్ శిరీష అన్నారు. మండలంలోని మహ్మద్ నగర్ గ్రామంలో డీఎంహెచ్‌వో ఆదేశాల మేరకు డాక్టర్ తనూజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె తనిఖీ చేశారు. మహ్మద్‌నగర్‌లో ఇంటింటికీ తిరిగి ఆర్ఎఫ్ఎస్, డీ వాటరింగ్ యాంటీ లార్వా ఆపరేషన్ చేయడం, ఇంటింటికి తిరిగి పైరిత్రమ్ స్ప్రేయింగ్ చేయడం జరిగింది. నీరు నిల్వ ఉన్న గుంటల్లో తెమోఫాస్ చల్లించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సుకృత, సర్వలైన్స్ ఆఫీసర్ డాక్టర్ పర్షియా నాయక్, డీపీహెచ్ఎన్ అన్నామేరి, డాక్టర్ ఇమ్మానియేల్, డాక్టర్ వెంకట్ ప్రకాష్, ఎస్‌యూవో కుమారస్వామి, హరి, ఎంపీటీసీ లంకా విజయలక్ష్మి, సయ్యద్ రసూల్, బాద్‌షా, కరీం తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేయాలి

**- డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు**

**పాల్వంచ, ఆగస్టు 25 - ప్రభాతవార్త:**

గ్రామాల అభివృద్ధి విషయంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో, అవగాహనతో పనిచేయాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పాల్వంచ మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మడివి సరస్వతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి చేయాలన్నారు. ప్రరజలు



ఎంతో నమ్మకంతో ఎంపిక చేసిన ప్రజా ప్రతినిధులకు సమస్యల పరిష్కారానికై సహకరించాలని అన్నారు. గైర్హాజరైన శాఖాధి కారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అప్పారావు, డీటీ వినయశీల శ్రీరామ్, ఎంపీవో నారాయణ, ఆర్ఐ హచ్చా, ఏపీవో రంగా, ఏపీఎం రాంబాబు, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## 2నెలల పాటు వైద్య సెలవులో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్

**ఖమ్మం, ఆగస్టు 25, ప్రభాతవార్త :**

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ ఈ నెల 16 నుండి 2నెలల పాటు వైద్య సెలవులో వెళ్ళగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కార్యాలయ రోజువారి పరిపాలన సాఫీగా సాగేందుకు వీలుగా అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్‌కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా ఇన్‌చార్జీ బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ విధులందు చెరువరకు డి మధుసూ దన్‌నాయక్, ఇన్‌చార్జీగా బాధ్యతలు నిర్వర్తిం చాలని ఉత్తర్వులలో కలెక్టర్ పేర్కొన్నారు.

## పోలీసులు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి

**-ఆర్డీవో మంగీలాల్**

**భద్రాచలం ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం చర్ల మండలంలోని బోధనేల్లి గ్రామ సరిహద్దుల్లో పోలీసులకు, నిషేధిత సిపిఐ మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల సంఘటనపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని భద్రాచలం ఆర్డిఓ మంగీలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 01 ఆగస్టు 2021వ తేదీన ఉదయం 8 గంటల 15 నిమిషాలకు బోధనెల్లి గ్రామ సరిహద్దులలో పోలీసులకు, నిషేధిత సిపిఐ మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల సంఘటనపై 2021 ఆగస్టు 21 ద్వారా మెజిస్ట్రేయల్ విచారణ జరపాల్సినదిగా రెవెన్యూ డివిజనల్ అధికారి, సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ భద్రాచలంవారిని కలెక్టర్ ఆదేశించినందున ఆ ఆదేశానుసారం ఎవరైనా సదరు సంఘటనపై వివరములు లేదా అభ్యంతరములను సంబంధిత సమాచారంను రాతపూర్వకముగా 05 సెప్టెంబర్ 2023 ఉదయం 10:30 గంటలకు రెవెన్యూ డివిజనల్ అధికారి, సబ్ డివిజనల్ మెజిస్ట్రేయల్ భద్రాచలం కార్యాలయం నందు రాతపూర్వకంగా గాని లేక మౌఖికముగా గాని తెలియజేయవచ్చునని ఆయన అన్నారు.

## ఘనంగా శ్రావణమాస వ్రతోత్సవములు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా అధిక సంఖ్యలో మహిళలు అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలునిర్వహించి ఆలయంలో వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చాకులు విశ్వనాథశర్మ మాట్లాడుతూ .. శ్రావణమాసం పవిత్రమాసం కావడంతో ఈ మాసం ఆరంభం నుండి అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి వచ్చి పూజలు నిర్వహిస్తున్నారు. అయితే ఈ మాసం రెండవ శుక్రవారం మహిళలకు ఎంతో పవిత్రమైనదని, ఈ పవిత్రమైన రోజున వరలక్ష్మి అమ్మవారి పూజలో పాల్గొనడానికి భక్తులు అధిక సంఖ్యలో దేవాలయాలకు విచ్చేశారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా స్త్రీలు కలకాలం దీర్ఘసుమంగళిలుగా ఉండాలని, కుటుంబం సుఖసంతోషాలతో వర్థిల్లాలని అమ్మవారిని కోరారు. సంవత్సరం అమ్మవారి కృపాకటాక్షలు ఉంటాయని అర్చకస్వాములు తెలిపారు.

## చెవెళ్ల సభను విజయవంతం చేయండి

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



నేడు చేవెళ్లలో నిర్వహించనున్న ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ సభను విజయ వంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కోరారు. ఈ మేరకు శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే పాల్గొనున్నారని తెలియజేశారు. ఈ డిక్లరేషన్‌తో ఎస్సీ ఎస్టీలకు రాబోవు కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించనున్నారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని పేర్కొ న్నారు. ఖమ్మం జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు, పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

# ఖమ్మం అసెంబ్లీకి జావీద్ దరఖాస్తు

## నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**ఖమ్మంకార్పొరేషన్ ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ ఖమ్మం అసెంబ్లీ స్థానానికి దరఖాస్తు చేసుకునేందుకు శుక్రవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి కాలువడ్డు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ పై ప్రజలు విసుగు చెందారని తెలంగాణ ప్రజానీకం రాష్ట్రం మార్పు కోరుకుంటుందని స్పష్టం చేశారు. యువనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో మల్లికార్జున్ కార్గె సారథ్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని టిఆర్ఎస్ నేతలకు ఇండ్లకే పరిమితమయ్యే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని జోష్యం చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో 30శాతం పథకాలు కమిషన్ దార్లకే అని విమర్శించారు.ఏ ఒక్క వర్గాన్ని కూడా కేసిఆర్ బాగు చేయలేదని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అదోగతి పట్టించాడని ఆరోపించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వైపే చూస్తున్నారని కచ్చితంగా ఎగిరేది కాంగ్రెస్ జెండానే అని అన్నారు.







# రెజోనెన్స్ శ్రీనగర్‌లో వరలక్ష్మీ వ్రతం వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 25, ప్రభాతవార్త ః**
క్షీరసాగరంలో పుట్టి, వైకుంఠాన మెట్టి అమృతకరిశాబ్ధి నుండి అనంతకోటి చంద్రకాంతులతో అవతరించిన దేవి శ్రీమహాలక్ష్మి అమ్మవారిని శ్రావణమాసంలో 2వ శుక్రవారం వరలక్ష్మీవ్రతంగా పూజించుకుంటాం. ఈ వ్రత వేడుకను స్దానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో అత్యంత భక్తి శ్రద్దలతో, ఆనందోత్సాహాలతో పుణ్యవ్రతాన్ని ఆచరించారు. ముందుగా ఒక మండపాన్ని ఏర్పాటు చేసి, మండపం పైన బియ్యం పిండితో ముగ్గు వేసి, శ్రీలక్ష్మీదేవి పటాన్ని ఉంచి, కలశాన్ని ఏర్పాటు చేశారు. పజా సామాగ్రినంతా సిద్దం చేసుకొని అమ్మవారిని షోడశోపచారాలతో పూజించారు. 9పోగుల తొరనమును చేతికి కట్టుకున్నారు. ప్రదక్షిన నమస్కారాలు చేశారు. చిన్నారులకు వరలక్ష్మి వ్రత ఔన్నత్యం, దాని మహత్యం గురించి డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు వివరిస్తూ మన సంస్కృతి, సంప్రదాయాలలో భాగమైన వేడుకలలో స్త్రీలు మాత్రమే ప్రత్యేకంగా నిర్వహించే వేడుక శ్రీ వరలక్ష్మి వ్రతమని తెలిపారు. అమ్మవారి అనురాగాన్ని, అనుగ్రహాన్ని విద్యార్ధినులకు అందించుట కోసం పాఠశాలలో నిర్వహించామని తెలిపి, అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమలో పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి, ప్రిన్సిపాల్ ఎం ప్రసన్నరావు, బోదన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# అర్జున్ కేఫ్‌ను ప్రారంభించిన డివిజన్ కార్పొరేట్ కర్నాటి కృష్ణ

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**
శుక్రవారం 41వ డివిజన్ చెరువు బజార్ మమతా రోడ్‌ల గల అర్జున్ కేఫ్‌ను డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కర్నాటి కృష్ణ మాట్లాడుతూ నా అనుచరుడు డివిజన్ యూత్ నాయకుడు భోనగిరి ఉపేందర్ తన కుటుంబ ఉపాధి కోసం ఏర్పాటు చేసిన అర్జున్ కేఫ్ విజయవంతంగా నడవాలని మనస్పూర్తిగా కోరుకుంటూ ప్రారంభం చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో రేగళ కొండల్, శంకర్, చిక్కుల నాని, పగిళ్లపల్లి రాజు, పవన్‌య కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రెజోనెన్స్ ఇన్స్పోలో వరలక్ష్మీ వ్రతం



## భక్తి శ్రద్దలతో జరుపుకున్న వరలక్ష్మీ వ్రతం

**ఖమ్మం విద్యా విబాగం, ఆగస్టు 25, ప్రభాతవార్త ః**
వీడియోస్ కాలనీ రెజొనెన్స్ ఇన్స్ఫోలో వరలక్ష్మి వ్రతాన్ని భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. వరలక్ష్మి వ్రతం... చిన్నారులకు వరలోఈ్మ వ్రతం ఔన్నత్యం, దాని మహోత్యం గురించి పాఠశాల డైరెక్టర్ నీలిమ చిన్నారులకు వివరిస్తూ మన సంస్కృతి, సాంప్రదాయాలలో భాగమైన వేడుకలలో స్త్రీలు మాత్రమే ప్రత్యేకంగా నిర్వహి ంచే వేడుక శ్రీ వరలక్ష్మి వ్రతమని తెలిపారు. అమ్మ వారి అనురాగాన్ని, అనుగ్రహాన్ని విద్యార్ధినులకు అందించటం కోసం పాఠశాలలో నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ఆర్వీ నాగేంద్రకుమార్, కె శ్రీధర్‌రావు, ప్రిన్సిపల్, ఉపాద్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# సత్తుపల్లి నుండి ఖమ్మం తరలిన తుమ్మల దండు




## భారీ ర్యాలీగా కార్లతో వెళ్లిన ప్రజలు

**సత్తుపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త:**
ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ అసెంబ్లీ టికెట్టు కోసం ఆశించిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు గులాబీ దళపతి, ముఖ్యమంత్రి కేసీఆర్ జాబితాలో టికెట్టు ఇవ్వకపోవడంతో తుమ్మల అనుచరులు, అభిమానులు గులాబీ దళపతి పై ఆగ్రహావేశాలతో నిప్పులు చెరుగుతున్నారు. మాజీ మంత్రి తుమ్మల ఈ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేస్తానని గతంలో అనుచర గనంతో చెప్పుకుంటూ వస్తున్నారు. గత మూడు రోజుల క్రితం ప్రకటించిన టికెట్ల జాబితాలో తుమ్మలకు మొండి చేయి చూపడంతో భంగపడ్డ తుమ్మలకు తాము సైతం మీ వెంటే ఉంటామని ఆయన అనుచర గనం రెండు రోజుల క్రితం నియోజకవర్గ వ్యాప్తంగా కదిలి సత్తుపల్లిలో అత్యవసర మీటింగు ఏర్పాటు చేసుకున్నారు. టీఆర్ఎస్ ఎస్ అంటే ఊసే లేని ఈ నియోజకవర్గంతోపాటు యావత్ జిల్లాలోని పార్టీ బలోపేతానికి అర్హ్యుడైన తుమ్మలను కేసీఆర్ విస్మరించడాన్ని ఆయన అభిమాను జీర్ణించుకోలేక పోతున్నారు. నమ్మిన సిద్దాంతానికి కట్టుబడి పార్టీ వీధేయతతో నమ్మకంగా పనిచేసిన తుమ్మలవంటి వారినే పార్టీ పక్కన పెడితే ఇక బీఆర్ఎస్‌పార్టీలో ఒక్క క్షణం ఉండటానికి వీలు లేదని అనుచర గనం ఘంటాపథంగా చెబుతున్నారు. పార్టీ మారి తుమ్మల తడాకా అంటే ఏమిటో చూపిద్దామని శబదం చేస్తున్నారు అనుచర గనం అభిమానులు. హైదరాబాదు నుండి శుక్రవారం ఖమ్మం వస్తున్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు జిల్లా సరిహద్దు గ్రామమైన నాయకన్ గూడెం వద్ద స్వాగతం పలకడానికి సత్తుపల్లి నియోజకవర్గంలోని వేంసూరు, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల నుండి మండలానికి 50 కార్ల చొప్పున నియోజకవర్గం నుండి 300 కార్లతో ర్యాలీగా అనుచర గనం వెళ్లడం జరిగిందని తుమ్మల అనుచరులు చల్లగుళ్ల నర్సింహారావు, ఖాజా శ్రీనులు ప్రభాత వార్తతో తెలిపారు. ఇప్పటి వరకు బీఆర్ఎస్ పార్టీలో కొనసాగిన తామంతా పార్టీకి గుడ్ బై చెబుతున్నామని, భవిష్యత్‌లో తుమ్మల అభిమానుల తడకా ఏమిటో చూపించి తీరుతామని వారు శబదం చేస్తున్నారు. కార్ల ర్యాలీలో ఎవరి ప్లెక్సీలు పెట్టకుండా ఒక్క తుమ్మల నాగేశ్వరరావు ప్లెక్సీ మాత్రమే పెట్టుకొని వెళ్లడం విశేషం . ఈ ర్యాలీలో తుమ్మల ఫోటో, కాంగ్రెస్ జెండాలతో అక్కడక్కడా కనిపించాయి. ఎక్కువ అనుచర గనం కాంగ్రెస్‌లో చేరాలని తుమ్మల అభిమానులు అనుచరులు మొగ్గు చూపుతన్నారు. తమ్మలకు స్వాగతం పలకడానికి నియోజకవర్గం నుండి వెళ్లిన వారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు, మధర్ థెరిస్సా విద్యా సంస్థల చైర్మన్ చలసాని సాంబశివారావు, కొత్తూరు ప్రభాకర్‌రావు, డా.. కూసంపూడి నర్సింహారావు, మాజీ ఎంపీపీ జేష్ట అప్పారావు, రాచూరి గంగ రాజు, చీకటి రామారావు, సర్పంచ్ ఫైజుద్దీన్, ఎంపిటీసీ ఈసంపల్లి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ చింతనిప్పు సత్యం, సోమరాజు సీతారాజు, వెలిశాల చెన్నాచారి, జక్కంపూడి కృష్ణమూర్తి, దివిశాల నర్సింహారావు, మాజీ సర్పంచ్ గడ్డం అంజిరెడ్డి, పోట్రు సత్యంలతో అనుచరులు, అభిమానులు పెద్ద ఎత్తున కార్లలో ర్యాలీగా తరలి వెళ్లారు.



# బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న వ్యక్తికి పల్లా కిరణ్‌కుమార్ సాయం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం జిల్లాకు చెందిన బట్ట పోతుల శ్రీకాంత్ రోజు వారి కూలి చేసుకుంటూ తన భార్య రాణి, నలుగురు చిన్న పిల్లలు పోషించుకుంటూ ఉన్న సమయంలో ఎముకలు క్యాన్సర్ రావడంతో కుటుంబాన్ని పోషించలేని ఆర్థిక పరిస్థితిని తెలుసుకుని మానవత దృక్పథంతో ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్‌కుమార్ మందుల నిమిత్తము ఆర్థిక సహాయాన్ని, బియ్యంతో పాటు నూనె, పప్పు మరికొన్ని నిత్యావసర సరుకులు వారి నలుగురు చిన్న పిల్లకు చాక్లెట్లు, బిస్కెట్లు వంటి అందించారు. ఈ కార్యక్రమంలో చిలకబత్తిని కనకయ్య, గుమ్మగి కనకరాజు, జంగం లక్ష్మినారాయణ, అవుట మధు, గంటెల దాస్, అవుట వెంకటేశ్వర్లు, గంజికుంట్ల వెంకటేష్, బట్టపోతుల ప్రవీణ్, మహిళలు పాల్గొన్నారు.

## ఐఐటి విద్యార్థికి సాయం



రఘునాధపాలెంలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన బుట్టి కిరణ్, సుజాత దంపతుల కుమార్తె కీర్తిప్రియకు ఐఐటి చదువు నిమిత్తం ఆర్థిక సహాయాన్ని పల్లా కిరణ్‌కుమార్ అందించారు. ఈ సందర్భంగా పల్లా కిరాణ్ మాట్లాడుతూ.. విద్యా అన్నది అతి ప్రాముఖ్యమైనదని, దేశ ప్రగతి విద్యార్థుల చేతుల్లోనే ఉందని, అందరూ విద్యావంతులైనప్పుడే దేశంలో నిరుపేదలు అనే మాట ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలకబత్తిని కనకయ్య, గుమ్మడి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.




## జగ్గారం పోడురైతుల ఆవేదన

అశ్వాపురం,ఆగస్టు25,ప్రభాతవార్త.



మండలంలోని జగ్గారం పంచాయతీ పరిధిలోవున్న సర్వేనెంబర్ 400,400/2ప్రభుత్వ భూమిని సర్వే జరిపించి యేండ్ల తరబడి సాగుచేసుకుంటున్న 300మంది పోడు సాగుదారులకు భూమిపై హక్కు కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బాధితులు ఆందోళన చేపట్టారు.భూమిపై రెవెన్యూ రికార్డుల ప్రకారం ప్రభుత్వభూమిగా వున్నప్పటికీ దానిని ఫారెస్ట్‌భూమిగా అధికారులు చూపిస్తున్నారని,స్థానిక అధికార పార్టీ నాయకులు చెప్పినవారికి అందులోనుండి 116ఎకరాలు పంపిణీచేశారని,అదేభూమిని నమ్ముకొని జీవిస్తున్న 350మంది బీసీ,ఎస్సీ,ఎస్టీవర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతోందని వారు ఆవేదన చెందుతున్నారు.అక్కడికి చేరుకున్న ఫారెస్ట్,పోలీసు అధికారులు స్టేషన్‌కు వచ్చి మాట్లాడాలని సూచించగా ఇక్కడే సమస్య పరిష్కారం కావాలంటూ బైఠాయించారు.గతంలో ఇదేవిషయంపై జిల్లా కలెక్టర్,ఐటీడీఏ పీఓకు ఫిర్యాదు చేశామని వారు సర్వే ్వకు ఆదేశించినా ఫలితం లేదని పోడుసాగుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఫారెస్ట్,రెవెన్యూ అధికారులు ఉమ్మడి సర్వే చేపట్టి భూములను పోడు సాగుదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## స.హ రక్షణ చట్టం మండల కన్వీనర్‌గా బచ్చలకూరి

అశ్వాపురం,ఆగస్టు25,ప్రభాతవార్త.



సమాచార హక్కు రక్షణచట్టం మండల కన్వీనర్‌గా మల్లెలమడుగుకు చెందిన బచ్చలకూరి వెంకన్నను శుక్రవారం సమాచార హక్కు రక్షణ చట్టం భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఆనంద్,ఉపాధ్యక్షురాలు పూనెం పద్మ నియమించారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల కన్వీనర్ బాధ్యతలు అప్పగించిన అధ్యక్ష, ఉపాధ్యక్షులకు కృతజ్ఞతలు తెలుపుతూ సమాచార హక్కు రక్షణచట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారికి నాయ్యం జరిగేలా కృషి చేస్తానన్నారు.

## అన్నిరకాల అభివృద్ధిపనులను పూర్తిచేయాలి

**- పీఆర్ ఇంజనీర్లతో ప్రభుత్వవిప్ రేగా**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 25 :

పినపాక నియోజకవర్గంలో అన్నిరకాల అభివృద్ధిపనులను త్వరగతిన పూర్తిచేయాలని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్‌శాఖ ఇంజనీర్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఎక్కడా అభివృద్ధికి ఆటంకం కలగకుండా చూడాలని, చేసే అభివృద్ధిపనులు ప్రజలకు తెలియాలన్నారు. అన్నిరకాలుగా అభివృద్ధికి సహాయసహకారాలు అందిస్తానని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పీఆర్‌డీఈ సైదులురెడ్డి, ఏఈఈ రెనాల్డ్ తదితరులు పాల్గొన్నారు.



# గృహలక్ష్మీ పథకం గిరిజనేతరులకు లేనట్లేనా ?

మణుగూరు రూరల్,ఆగస్టు 25 ప్రభాతవార్త:

సొంత జాగ ఉన్న పేదలకు పక్కా ఇండ్లు నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మీ పథకాన్ని ప్రవేశ పెట్టింది. ఇంటి నిర్మాణానికి రూ.3లక్షలు ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో ఆర్థిక సాయం అందిస్తుండటంతో ఇండ్లులేని పేదలు పెద్ద ఎత్తున గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తులు చేసుకున్నారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో 928 దరఖాస్తులు రాగ,మండలంలోని అన్నీ పంచాయితీలు కలిపి 964 గృహలక్ష్మీ కొరకు దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం. ఇది ఇలా ఉంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




మణుగూరు ఏజెన్సీ ప్రాంతం కావడం 1'బై70 చట్టం అమలులో ఉండటంతో గిరిజనేతరులకు గృహలక్ష్మీ పథకం వర్తించదని సంబంధిత అధికారులు తెలపడంతో ఎస్సి,బిసి,ఓసి తదితర కులాల వారి ఆశలు అడియాశలయ్యాయి. ఎన్నో ఏండ్లుగా ఇక్కడ ఇండ్లు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నామని..ఇంటి నిర్మాణానికి ఆర్థికసాయం అందుతుందని ఎంతో ఆశతో గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకుంటే ఇలా చేయడం భావ్యం కాదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్,ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగాకాంతారావు స్పందించి ఏజెన్సీ ఏరియాల్లో గిరిజనేతరులకు సైతం గృహలక్ష్మీ పథకం వర్తింపజేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 25 :



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు శుక్రవారం ఆళ్లపల్లి మండలం మార్కోడు గ్రామానికి చెందిన లబ్ధిదారులకు రూ.3.50లక్షల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేగావిష్ణు ట్రస్ట్ గొడుగుల పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 25 :

మణుగూరు మండల కేంద్రంలో రేగావిష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం చిరువ్యాపారులకు ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు చేతులమీదుగా గొడుగులపంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న సెకండ్ ఏఎన్ఎంల దీక్షలు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 25 :




సెకండ్ ఏఎన్ఎంలను పర్మినెంటు చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా సెకండ్ ఏఎన్ఎంలు చేస్తున్న ఆందోళన 10వరోజుకు చేరుకుంది. మణుగూరు ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా సెకండ్ ఏఎన్ఎంలు దీక్షల ద్వారా ఆందోళన కొనసాగిస్తున్నారు. పలు రాజకీయపార్టీల నాయకులు శుక్రవారం వారికి మద్దతు తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునికి సత్కారం

ములకలపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త :

ములకలపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన ఎండీ.జహీరుద్దీన్‌ను యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కోరంపల్లి చెన్నారావు, మండల కాంగ్రెస్‌అధ్యక్షులు పేటేటి నర్సింహారావు, మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి,సీనియర్ నాయకులు గోపిలు శుక్రవారం పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బగ్గారపు సత్యనారాయణ, గాదె తిరుపతిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు పాలకుర్తి రవి, శెనగపాటి రవి, సోయం చిన్నారి, యూత్ నాయకులు కుంజా వెంకట్, చిడిపి భాను, కోండ్రు భాస్కర్, వెల్‌కం వెంకటేష్, కుర్సం రాంబాబు, కోండ్రు ప్రసాద్, మేకల నరేంద్ర, సున్నం చిన్నరాజు, పెండ్యాల నాగు, ఇష్యూ బాబు, శ్రీను, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# హీరో గ్లామర్-125 బైకును ఆవిష్కరించిన ప్రభుత్వవిప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 25 :

మణుగూరు మండల కేంద్రంలోని శ్రీభార్గవ ఆటోమొబైల్స్ హీరోషోరూమ్‌లో హీరో మోటోకార్ప్ నూతనంగా ప్రవేశపెట్టిన న్యూగ్లామర్-125 సీసీ బైకును రాష్ట్ర ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆవిష్కరించారు. తొలుత జ్యోతిప్రజ్వళన చేశారు. అనంతరం రేగా కాంతారావును షోరూం నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీభార్గవ ఆటోమొబైల్స్ షోరూం





యజమాని నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడినడ మాట్లాడుతూ 2020కి ముందు తెలంగాణ ప్రజలకు ఎంతో ప్రీతిపాత్రమైన గ్లామర్ 125ను ప్రజల కోరికపై మళ్లీ హీరో మోటార్ కార్ప్ లాంచ్ చేసిందన్నారు. ఇందులో మల్టిపుల్ డిజిటల్ కాంసోల్, రియల్‌టైం మైలేజీ ఇండికేటర్, యూఎస్‌బీ మొబైల్ చార్జింగ్ పోర్టు కల్గిఉందన్నారు. ఈ విశిష్టతలు ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, బూర్గంపాడు జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, కీసర శ్రీనివాసరెడ్డి, వట్టం రాంబాబు, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, శ్యామల రామిరెడ్డి, పినపాక పీఏసీఎస్ అధ్యక్షులు రవివర్మ, షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

*గుండాల, ఆగస్టు 25 ప్రభాతవార్త :*



రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో బిజేపీ పార్టీని బలోపేతం చేయాలని ఒరిస్సా ఎంఎల్ఏ డాక్టర్ ముఖేశ్‌మహాలింగ్ శుక్రవారం అన్నారు. మండల కేంద్రంలో పోలింగ్ బూత్ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ జాతీయ కమిటీ ఆదేశాల ప్రకారం పార్టీ బలోపేతం కోసం నిర్వహిస్తున్న ప్రవాస్‌యోజన కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి వివరించారు. మండలంలో బూత్‌స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఇచ్చే నజరాణాలకు అమ్ముడు పోవద్దని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో నీతివంతమైన పరిపాలన కోసం భారతీయ జనతా పార్టీకి ఓట్లు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షులు సోలం సతీష్, తాటికొండ శ్రీనివాసచారి, శ్రీరామ్‌చంద్రయ్య, పున్నం భిక్షపతి, జాడి దేవేంద్ర, వరప్రసాద్, బి సీతారాంనాయక్, కె ప్రభాకర్‌రావు, ఒ ప్రసాద్, వెంకట్, వజ్రం, అబ్బు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్ శశాంక

*మరిపెడ, ఆగస్టు25, ప్రభాతవార్త*



త్వరలో రాష్ట్రంలో జరుగనున్న స్థానిక ఎన్నికలకు అధికారులు సంసిద్ధంగా ఉండి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలోని సెయింట్ అసిస్టెంట్ పాఠశాలలో ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్‌తో కలసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అధికారులు ఎన్నికలు ముగిసే వరకు స్థానికంగా ఉండి ఎన్నికల ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. వికలాంగుల కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఓట్లశాతాన్ని పెంచెందుకు అధికారులు చోరవ చూపాలన్నారు. ఈ పరిశీలనలో జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్, అదనపు ఎస్పి చెన్నయ్య, తొర్రూరు ఆర్డివో నర్సింహరావు, తహశీల్దారు సైదులు, ఎంపిడివో దన్‌సింగ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా వరలక్ష్మి పూజలు

*మరిపెడ, ఆగస్టు25, ప్రభాతవార్త*





మున్సిపాలిటి కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలోని మహిళలు శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని మహిళలు అమ్మవారికి పూలు, పండ్లు, గాజులు, నూతన వస్త్రాలు, నైవేద్యం సమర్పించి టెంకాయలు కొట్టి భార్యబర్తలు, పిల్లలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, పాడిపంటలతో తులతూగుతూ జీవించాలని అమ్మవారిని వెడుకున్నారు.

## ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

*మరిపెడ, ఆగస్టు25, ప్రభాతవార్త*



18సంవత్సరాలు నిండిన యువతీయువకులు కోత్త ఓటుకోసం ఈ నెల 26,27వ తేదీలలో స్పెషల్ క్యాంపెనింగ్ నిర్వహిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ తహశీల్దారు సైదులు కోరారు. శుక్రవారం మండలకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నేడు, రేపు స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఆయా బూతులోల్లో బిఎల్‌వోలు అందుబాటులో ఉంటారన్నారు. ఎవరికి ఎలాంటి సందేహాలు ఉన్నా ఓటరు నమోదు, తొలగింపులు, సవరణల నిమిత్తం మీ గ్రామాలలోని బూత్‌లెవల్ అధికారులను సంప్రదించాలన్నారు. బిఎల్‌ఓలు ఓటరుజాబితా లోని తప్పు ఒప్పులను సరిచేసుకోవాలన్నారు. ఓటర్ల నుండి ఎలాంటి పిర్యాదులు వచ్చినా బిఎల్‌వోలు పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. ఆయన వెంట డిటి రాజు తదితరులు ఉన్నారు.

## స్పాట్ అడ్మిషన్‌లను సద్వినియోగం చేసుకోవాలి

*మరిపెడ, ఆగస్టు25, ప్రభాతవార్త*

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల నర్సింహులపేట, మరిపెడలోని ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం బైపిసిలోని రెండు ఖాళీలను స్పాట్ అడ్మిషన్ ద్వారా భర్తీ చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సునిత శుక్రవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. 10వ తరగతి 2022-23సంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు ఈ నెల 28న కళాశాలలో ఉదయం 10గంటలకు స్పాట్ అడ్మిషన్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉత్సాహవంతులైన విద్యార్థినివిద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఎస్సి,ఎస్టి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు25, ప్రభాతవార్త*

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఎస్సి, ఎస్టి బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని గిరిజన సామాజిక చైతన్యవేధిక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆయన మాట్లాడుతూ.. గత 15సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు భర్తీచేయకుండా పాలకులు రాజ్యాంగంలో కల్పించిన హక్కులు, రిజర్వేషన్‌లను కాలరాస్తూ ఉద్యోగాలు భర్తీచేయకపోవడం శోచనీయం అన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటైజేషన్ చేస్తూ కాలయాపన చేస్తున్నారన్నారు. ఎస్సి, ఎస్టి నిరుద్యోగులు పిహెచ్‌డి, ఎం.టెక్, ఎం.ఏ, ఎం.ఎస్‌సి, పిజిలు చేసి ఉద్యోగాలు లేక కూలీలుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ దుడ్డెల రాంమూర్తి, పివైఎల్ పైండ్ల యాకయ్య, సిపిఎం కుర్ర మహేష్, సమాజ్‌వాది పార్టీ కొప్పుల రమేష్, ఎల్‌హెచ్‌పిఎస్ అడ్వకేట్ మోహన్‌నాయక్, డిబిఎస్‌ఎఫ్ పొలెపాక వెంకన్న, నాగెల్లి సురేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటా

*మహబూబాబాద్, ఆగస్టు25, ప్రభాతవార్త*

మానుకోట నియోజకవర్గంలోని బిఆర్ఎస్ కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటానని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం కేసముద్రం మండలం కాట్రపల్లి, కల్వల గ్రామాల్లోని వివిధ పార్టీలకు చెందిన సుమారు 200మంది దాకా బిఆర్ఎస్‌లో చేరగా పార్టీ క్యాంపు కార్యాలయంలో వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. సిఎం కేసీఆర్ అందిస్తున్న సుపరిపాలనతో నియోజకవర్గంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు బిఆర్ఎస్‌లో చేరడంతో ఆయా పార్టీలన్ని ఖాళీ అవుతున్నాయని ఎద్దేవా చేశారు. పార్టీ కార్యకర్తలందరికి ఎల్లవేళల అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, భారాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికల్లో సత్తాచాటుదాం

*మహబూబాబాద్ ప్రతినిధి, ఆగస్టు25, ప్రభాతవార్త*

త్వరలో జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో సత్తాచాటుదామని గోవా రాష్ట్రానికిచెందిన వాస్కోడిగామా నియోజకవర్గ ఎమ్మెల్యే కృష్ణసాల్కర్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్‌కు వచ్చిన సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వద్దకు తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. అదేవిధంగా మహబూబాబాద్ నియోజకవర్గంలో పార్టీ అభ్యర్ధిని గెలిపించే విధంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టికృషితో పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్‌నాయక్, యాప సీతయ్య, ఆకుల శ్రీనివాస్, శివర్ధన్‌రెడ్డి, బోయినపల్లి లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.




## 28న బస్ డిపో ప్రారంభం : ఎంఎల్ఏ



*ఇల్లందు అర్బన్, ఆగస్టు 25 ప్రభాతవార్త :*

గత ఆరు దశాబ్దాలుగా ఇల్లందు బస్సుడిపో కోసం ఎదురుచూసిన ప్రజల కళ ఇక నెరవేరనుందని ఈ నెల 28న బస్సుడిపో ప్రారంభం అవుతుందని శాసన సభ్యురాలు హరిప్రియ నాయక్ అన్నారు. శుక్రవారం బస్సుడిపోను సందర్శించి ప్రారంభానికి తగు ఏర్పాట్లు చేయాలని అధికార్లను ఆదేశించారు. బస్‌డిపోను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభిస్తారని అన్నారు. ప్రారంభం రోజున డిపోలో 24 బస్సులు అందుబాటులో ఉంటాయని సుమారు 100 మంది డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజ్ సిబ్బంది విధులు నిర్వహించనున్నట్లు ఎంఎల్ఏకు ఆర్‌టిసి అధికార్లు తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు బస్‌డిపో ప్రారంభం అవుతున్న నేపధ్యంలో అధికార్లు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ దిండిగల రాజేందర్, మున్సిపల్ వైస్ చైర్మెన్ సయ్యద్ జానీ పాషా, కొత్తగూడెం డిపో మేనేజర్ వెంకటేశ్వరావు, ఎన్ శ్రీనివాస్‌రెడ్డి, పి వెంకటేశ్వరావు, జెకె శ్రీను, యలమద్ది రవి తదితరులు పాల్గొన్నారు.

## అమిత్‌షా పర్యటనను విజయవంతం చేయండి



*ఇల్లెందు అర్బన్, ఆగస్టు 25 ప్రభాతవార్త :*

ఈ నెల 27న ఖమ్మంలో పర్యటించనున్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పర్యటనను ప్రజలు పార్టీ కార్య్కర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మహారాష్ట్ర విధానసభ డిప్యుటీ స్పీకర్ సమీర్ కునావర్ అన్నారు. ఇల్లెందు పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అసెంబ్లీ ప్రవాస్ యోజన, కేంద్ర హోంమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు బిజేపీ శ్రేణులు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో 119 నియోజక వర్గాల్లో పార్టీ ప్రత్యేక దృష్టి సారించిందని పార్టీ అభ్యర్దుల గెలుపుకోసం నెలలో 8 రోజులు ప్రవాస ఎంఎల్ఏలు పని చేస్తారని అన్నారు. ఇల్లెందు నియోజకవర్గం నుండి సభకు 10 వేల మందిని తరలించాలని కోరారు. అమిత్‌షాతో మాట్లాడి ఇల్లెందు రైల్వేస్టేషన్‌కు పూర్వవైభవం తెచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ మాజీ ఎంఎల్ఏ ధర్మారావు, రాజవర్దన్‌రెడ్డి, నాళ్ళ సోమసుందర్, గోపీ కృష్ణ, రాంచంద్రనాయక్, సంజీవరెడ్డి, మురళీ కృష్ణ, ఇల్లెందు మాజీ ఎంఎల్ఏ ఊకె అబ్బయ్య, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతరించిపోతున్న జీవవైవిధ్యాన్ని రక్షించాలి

*మహబూబాబాద్, ఆగస్టు25, ప్రభాతవార్త*

హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి అంతరించిపోతున్న జీవవైవిద్యాన్ని రక్షించాలని హరితమిత్ర అవార్డు గ్రహిత దైద వెంకన్న అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రానికి చెందిన జంగాల వెంకటేష్-కీర్తి దంపతుల కుమార్తె భవ్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా స్థానిక పులిగోపాల్‌నగర్‌లోని పార్కులో మొక్కలు నాటి వాటి సంరక్షణ కోసం ట్రీగార్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రకృతి వైపరిత్యాలు పెరిగిపోతున్నందున ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలని తద్వారా భావితరాల వారికి స్వచ్ఛమైన గాలి అందించవారం అవుతామన్నారు. తెలంగాణలో ఉన్న మూడుకోట్ల మంది ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటినా మూడుకోట్ల మొక్కలు నాటవచ్చున్నారు.




# ఆలయాల్లో మహిళల ప్రత్యేక పూజలు







## ఘనంగా వరలక్ష్మి వ్రతాలు

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త

శ్రావణ మాస వరలక్ష్మి వ్రతం పురస్కరించుకొని అశ్వారావుపేట మండల వ్యాప్తంగా మహిళలు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో మహిళలు ఇళ్ళవద్ద భక్తిప్రపక్తులతో వరలక్ష్మి వ్రతాలను ఘనంగా జరుపుకున్నారు. ఇంటివద్ద అమ్మవారిని ఆహ్వానించి పలు రకాల పిండివంటలతో నైవేద్యాలు సమర్పించారు. మండల కేంద్రం అశ్వారావుపేటలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో, శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో, విఘ్నేశ్వర ఆలయంలో, గ్రామ దేవత ముత్యాలమ్మ, శ్రీ కనకదుర్గ ఆలయం, కోటమైసమ్మ ఆలయంతో పాటు మండలంలోని వినాయకపురం చిలకలగండి ముత్యాలమ్మ, గుర్రాలచెర్వు కనకదుర్గ ఆలయం, నారాయణపురం కట్టమైసమ్మ ఆలయాల్లో తెల్లవారుఝాము నుండి మహిళలు అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు. స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అష్టలక్ష్మి అమ్మవార్లకు మహిళలు కుంకుమ పూజలు, అభిషేకాలు, లలిత సహస్రనామార్చనలు జరిపారు.

# వాగొడ్డుగూడెంలో పోడు వివాదం





అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వాగొడ్డుగ్రామంలో శుక్రవారం అటవీ అధికారులకు, ఆదివాసీ గిరిజనులకు మధ్య పోడు భూముల విషయంలో వివాదం ఏర్పడింది. గ్రామంలో ఆదివాసీలు సేద్యం చేస్తున్న పోడు భూములలో కంప విత్తనాలు పోస్తున్న అటవీ అధికారులను, సిబ్బందిని ఆదివాసీలు అడ్డుకున్నారు. ఆదివాసీలు వేసిన పంటలను ధ్వంసం చేస్తూ పంట మీద కంప విత్తనాలు పోస్తున్నారని అటవీ రేంజర్‌ను, సిబ్బందిని వారు నిలదీశారు. దీంతో ఘర్షణవాతావరణం నెలకొన్న నేపథ్యంలో ఆ ప్రాంతం రణరంగంగా మారింది. ఈ క్రమంలో అటవీ అధికారులు ఆదివాసీ మహిళలపై దౌర్జన్యం చేసి బూతులు తిట్టారంటూ ఆదివాసీలు ఆరోపిస్తున్నారు. మహిళలపై దాడులు చేసిన అటవీ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

### చర్లలో పేదలపై జరిపిన దాడులకు ఖండన

అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:

గోదావరి వరద బాధితులు చర్ల గ్రామంలో గృహాలు వేసుకొని నివశిస్తుండగా పోలీస్‌లు దాడి చేసి గుడిసెలు పీకేయడాన్ని సిపిఐఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సుమారు 15 గ్రామాల దళితులు, ఆదివాసీలు, ఇతర బలహీన వర్గాల వారు దశాబ్దాలుగా గోదావరి వచ్చినప్పుడల్లా ఇబ్బంది పడుతున్నారని కాగా వారికి ప్రజాపంథా ఆధ్వర్యంలో సర్వేనెంబర్ 117ప్రభుత్వ భూమిలో పాకలు నిర్మాణం చేసుకోగా పోలీస్‌లు పీకేయడం బాదాకరమన్నారు. వెంటనే వారికి స్థలాలు కేటాయించి గృహలక్ష్మి కింద రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### మద్యం టెండర్ల కేటాయింపులో గిరిజనులకు జరిగిన అన్యాయంపై

# హైకోర్టును ఆశ్రయించిన కామేపల్లి జడ్పీటీసీ



కామేపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:

కామేపల్లి జడ్పీటీసీ సభ్యులు బానోత్ వెంకటప్రవీణకుమార్ నాయక్ మద్యం టెండర్ల కేటాయింపులో గిరిజనులకు జరిగిన అన్యాయం పై హైకోర్టును ఆశ్రయించారు. అందుకు సంబంధించిన వివరాలను జడ్పిటిసి ప్రవీణ్‌నాయక్ శుక్రవారం విలేకర్లకు తెలిపారు. జీవో నెంబర్ 86 ప్రకారం ఖమ్మం జిల్లాలో గిరిజనులకు 8షాపులు కేటాయించాలని కానీ కేవలం 2 మాత్రమే కేటాయించడంపై హైకోర్టులో రిట్ ఫిటిషన్ వేశారు. జడ్పీటీసీ వేసిన రిట్ ఫిటిషన్‌కు సానుకూల ఉత్తర్వులు వెల్లడించిన హైకోర్టు వాదనలు విన్న తర్వాత అబ్కారీ శాఖ తెలంగాణ ప్రభుత్వానికి ప్రశ్నిస్తూ పిసా చట్టం మినహాయించిన తర్వాత గిరిజనులకు జీవో నెంబర్ 86ప్రకారం 5శాతం మద్యం దుకాణాలను ఖమ్మం జిల్లాలో కేటాయించాలనే నిబంధనలను ఉల్లంఘించి 8షాపులను కేటాయించవలసిన చోట 2షాపులను మాత్రమే ఏలా కేటాయిస్తారని దీనిపై అబ్కారీ శాఖ తెలంగాణ ప్రభుత్వం పూర్తి నివేదికలతోనే సెప్టెంబర్ 8వ తేదీలోగా వివరణ ఇవ్వాలని ఈ నోటిఫికేషన్‌ను అనుసరించి ఖమ్మం జిల్లాలో కేటాయించిన ఏధైనా దుకాణాల కేటాయింపు ఈ రిట్ ఫిటిషన్ ఫలితానికి లోబడి మాత్రమే ఉంటుందనే అదేశాలివ్వడం జరిగింది. గిరిజనులకు అనుకూలంగా హైకోర్టు ఉత్తర్వులు ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేసిన జడ్పీటీసీ గిరిజనుల సమస్యల కోసం ఎంత దూరమైనా వెళ్ళి పోరాడతానని తెలిపారు. గిరిజనుల హక్కుల కోసం పోరాడాల్సిన గిరిజన ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు ఎన్ను కోబడిన ప్రజాప్ర తినిదులు పదవులకు బానిసలై తెలంగాణ ప్రభుత్వం మొదటి నుంచి గిరిజను లకు అన్యాయం చేస్తూ వివక్ష చూపిస్తున్న రాజ్యాంగం ద్వారా వారికి కేటాయించబడిన అన్ని హక్కులను ప్రభుత్వం కాలరాస్తూ రిజర్వేషన్ల అమలు నుంచి పోడు భూములు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల దారి మళ్ళింపు దాక అన్ని శాఖల్లో మొండి చెయ్యి చూపిస్తూనే ఉన్నా నోరు మెదపకుండా ఉండటం సిగ్గుచేటన్నారు. ప్రతి ఒక్క గిరిజన నాయకుడు వారి చుట్టూ ఉన్న స్థానిక సమస్యలను వెలుగులోకి తెస్తూ పోరాడితే వారి హక్కులు రక్షించబడతాయని అన్నారు.

## ఆర్లపెంట గ్రామంలో ఆరోగ్య శిబిరం



దమ్మపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త:

పట్వారిగూడెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆర్లపెంట గ్రామంలో శుక్రవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ దివాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో పలువురికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో మురికి నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. గృహ సముదాయాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే రోగాల బారిన పడకుండా ఉండవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు, ఎచ్ఇఓ సత్యనారాయణ, హెచ్‌ఎస్ బషీరుద్దీన్, ఎంటిఎస్ విజయ్, ఎఎన్ఎం లక్ష్మమ్మ, ఆశా కార్యకర్త, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


## ఖమ్మం బయలు దేరిన తుమ్మల సైన్యం



దమ్మపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం హైదరాబాద్ నుండి ఖమ్మం చేరుకుంటున్న నేపథ్యంలో ఆయనకు స్వాగతం పలికేందుకు గాను దమ్మపేట మండలం నుండి తుమ్మల అనుచరులు ఖమ్మం బయలు దేరి వెళ్ళారు. ఇటీవల ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థులను ప్రకటించగా తుమ్మలకు స్థానం దక్కలేదు. ఈ పరిణామాల మధ్య హైదరాబాద్ నుండి జిల్లాకు వస్తున్న ఆయనను స్వాగతం పలికి కలిసేందుకు గాను ఆయనకు మద్దతుగా భారీ కాన్వాయ్‌లో పలువురు ప్రధమ, ద్వితయ శ్రేణి నాయకులు తరలివెళ్ళడం జరిగింది.

## నూతన బైక్‌ను ఆవిష్కరించిన ఎస్ఐ



దమ్మపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త:

మండల కేంద్రం దమ్మపేటలో సాయివెంగమాంబ షోరూల్‌లో న్యూ గ్లామర్ 125 సిసి బైక్‌ను స్థానిక ఎస్ఐ రవికుమార్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షోరూమ్ నిర్వాహకులు ఎస్ఐను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రావు, సైద, శ్రీనివాసరావు, యార్లగడ్డ అంజియ్య, ఎండి వలీభాషా, కొండపల్లి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.




# జనసంద్రంగా మారిన తనికెళ్ల టు వైరా రోడ్డు

## ర్యాలీకి భారీగా తరలివచ్చిన ప్రజలు

వైరా,ఆగస్ట్25,ప్రభాతవార్త:

తనికెళ్ల నుండి వైరా వరకు రహదారి జనసంద్రంగా మారింది. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన తర్వాత తొలిసారిగా వైరాకు వస్తున్న బానోతు మదన్‌లాల్‌కు స్వాగతం పలికేందుకు కొణిజర్ల మండలం తనికెళ్ల సమీపంలోని విజయ కాలేజీ వద్దకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. బానోతు మదన్‌లాల్ విజయ



కాలేజీ వద్దకు చేరుకోగానే ఘనస్వాగతంతో పాటు జేజేలు పలుకుతూ పూలవర్షం కురిపించి స్వాగతం పలికారు. విజయ కాలేజి వద్ద నుండి వైరా వరకు కొనసాగిన స్వాగతం ర్యాలీ మూడు గంటలు పైన కొనసాగింది. తనికెళ్ళ, కొణిజర్ల, పల్లిపాడు వద్ద పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి



స్వాగతం పలికారు. మహిళలు హారతులు అందించారు. ప్రజలకు దండం పెట్టుకుంటూ అభివాదం చేస్తూ ఏం జరిగిందో అర్థం కాలేదు. తర్వాత మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత తొలిసారి వైరా వస్తున్నారని తెలిపిన ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అడుగడుగున స్వాగతం పలికారు. ప్రజలు నియోజకవర్గ అభివృద్ధికి మరల మదన్‌లాల్ బిఆర్ఎస్ తరపున పోటీ చేయడం శుభపరిణామమంటూ మీ గెలుపు వైరా నియోజకవర్గ అభివృద్ధికి మలుపుగా మారుతుందని, ప్రతిఒక్కరూ మదన్‌లాల్‌తో కరచాలనం చేస్తూ చెప్పిన మాటలు ప్రజలను మరింత ఉత్తేజపరుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసిలు నంబూరి కనకదుర్గ, వాంకుడోతు జగన్, పోట్ల కవిత, బాదావత్ బుజ్జి, ఎంపిపిలు వేల్పుల పావని, దిశా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజినాయక్, కట్టా కృష్ణార్జున్‌రావు, వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, కొణిజర్ల మండల అధ్యక్షులు చిరంజీవి, సొసైటీ అధ్యక్షులు చెరుకుమల్లి రవి, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, అనుమకొండ రమేష్, కొత్తా వెంకటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ దొంతెబోయిన వెంకటేశ్వర్లు, మేడూరి



రామారావు, మాదినేని దుర్గాప్రసాద్, డాక్టర్ భూమాత కృష్ణమూర్తి, వనమా చిన్ని, తనికెళ్ల సర్పంచ్, చల్లా మోహన్‌రావు, గుజ్జర్లపూడి దేవరాజు, విలాసాగరం నరేష్, పివి.ప్రసాద్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, నారపోగు కిరణ్, పసుపులేటి సురేష్, కారుకొండ బోస్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం-కాలిపోతున్న విద్యుత్ మోటర్లు

## కరెంటు సబ్ స్టేషన్ ముందు సూర్యతండా రైతుల నిరసన

కారేపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త :

విద్యుత్ సరఫరాలో నిరంతరం అంతరాయం తరచుగాలో వోల్టేజన ప్రభావంతో కాలిపోతున్న మోటర్లు ఇదేనా ఉచిత విద్యుత్ అని రైతులు ఆందోళన చెందుతూ కారేలప్లి క్రాస్ రోడ్డు సబ్ స్టేషన్ ముందు దర్నా చేసిన ఘటన శుక్రవారం సింగరేణి మండలం సూర్యతండా గ్రామానికి చెందిన పలువురు రైతులు ప్రతిరోజు కరెంటు సరఫరా లేక విద్యుత్ మోటార్లు పనిచేయక వరి, మిరప నార్లు చచ్చిపోతున్నాయని సూర్యతండా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖాధికారుల పనితీరును నిరసిస్తూ కారేపల్లి క్రాస్ రోడ్‌లోని కరెంటు సబ్ స్టేషన్ ముందు సూర్యతండాకు



చెందిన రైతులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. లో వోల్టేజ్ సమస్య ఉందని కెపాసిటీ పెంచాలని విద్యుత్ శాఖకు డీడీలు సమర్పించిన సంబంధిత సిబ్బంది చేస్తున్న జాప్యం పట్ల రైతులు తీవ్ర అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమంలో దర్నా చేస్తున్న సబ్ స్టేషన్‌కు విచ్చేసిన ఏఈ విజయ్‌కుమార్‌ను నిలదీశారు. 65కెవి ట్రాన్స్‌పార్మర్ ఉండటం వలన విద్యుత్ సరఫరా సరిపోక మోటార్లు కాలిపోతున్నాయని, 100కెవి ట్రాన్స్‌పార్మర్ ఏర్పాటు చేయాలని డీడీలు కట్టిన ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ఆగ్రహం



వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఉచిత విద్యుత్ అని రైతులకు చెబుతున్న అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆరుకాలం కష్టించి పండించే రైతుల బాధలు మీకు పట్టవా..? అంటే నిలదీశారు. ట్రాన్స్‌పార్మర్ సామాన్లు వచ్చాయని పనులు చేయించే విధంగా చర్యలు తీసుకంటామని ఏఈ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు సక్రు, దస్వి, భీముడు, లక్ష్మణ్, రాజు, వీరు, బిచ్చానాయక్, బన్సీలాల్, చిన్న, వీరు, రమేష్, దేవ్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

కారేపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త :

నిరుపేదల సమస్యలు పరిష్కరించేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని ఇంది రామరాజ్యం కాంగ్రెస్ ప్రభు త్వంతోనే నిజమవుతుందని ా నియోజ కవర్గ టీపీసీసీ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. అప్పాయిగూడెం బిఖ్యాతండా తులసియతండా గ్రామాల్లో నాయకులు శాపా వాట్ నాగులు ఆద్వర్యంలో శుక్రవారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించి ఎన్నికల్లో పార్టీ విధానాలను ప్రజలకు వివరించారు. నేతలు గ్రామాల్లో మార్నింగ్ వాక్ నిర్వహిస్తూ ప్రతి ఇంటిలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భిఖ్యాతండా గ్రామంలో వాంకుడోత్ జిజాని తాను నివసిస్తున్న పూరి గుడిసెను చూపెడుతూ తన బాదలను కాంగ్రెస్ నేతల ముందు ఏ కరువు పెట్టారు. తన భర్త చనిపోగా ఇంటి స్దలం కుంట భూమి అమ్మి కర్మలు చేసినట్టు తెలిపారు. తనకు బిడ్డలు ఉన్నారని అల్లుడు కూడా చనిపోయాడని రోదిస్తూ ప్రభుత్వం ఏలాంటి సహకారం అందివ్వట్లేదని తెలపగా కాంగ్రెస్ నేత రాందాస్ నాయక్ భరోసా కల్పిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇల్లు



కట్టివ్వడంతో పాటు సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రాందాస్ నాయక్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతన్నలకు ఏకకాలంలో రూ. 2లక్షలు రుణమాఫీ, బూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి రూ. 12వేల ఆర్దిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. ధరణి పోర్టల్ రద్దు చేసి పోడు భూములకు పట్టాల పంపిణీ, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రూ. 500లకే మహిళలకు వంట గ్యాస్ సిలిండర్, పావలా వడ్డీ రుణాలు , చేయూత పథకం కింద వృద్దులు, వికలాంగుల, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు, డయాలసీస్ రోగులకు నెలకు రూ. 4వేలు పెన్షన్ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. తెల్ల కార్డున్న ప్రతి కుటుంబానికి రూ. 5లక్షల వరకు అన్ని జబ్బులకు ఆరోగ్య శ్రీ పథకం కింద ఉచిత వైద్యం, ఇల్లు లేని ప్రతి కుటుంబానికి రూ. 5లక్షలు ఆర్దిక సహాయం, ఇందరిమ్మ ఇల్లుకు మంజూరు, ప్రతి పేద కుటుంబానికి 9రకాల నిత్యావసర (రేషన్) పంపిణీ చేస్తామన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ. 4వేలు నిరుద్యోగ భృతి, ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలో 2లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాంకుడోత్ లక్కు, వాంకుడోత్ లక్ష్మణ్, విష్ణు, వెంకటేశ్వర్లు, భూక్యా రాములు, భూక్యా సూక్య, భూక్యా కృష్ణ, సొసైటీ డైరెక్టర్ హిరాలాల్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వినోద్‌నాయక్, మాజీ ఎంపీటీసీ రాంచందర్, ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ మేదరి టోనీ, ఎస్టీ సెల్ నాయకులు భీముడు, సీనియర్ నాయకులు తోటకూర రాంబాబు, బోదసెట్ రామ్, కలోత్ శ్రీను, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, జానీ, షబ్బీర్, తౌహిద్, బాబు,మంగీలాల్, హనుమ, ఈరు, హరిలాల్, రఘు, మేదరిబాలు, కళ్యాణ్, నవీన్, రవీందర్, మహిళా నాయకురాలు నాగవేణి, కుమారి, అభిమానులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో శ్రావణమాస వరలక్ష్మీ పూజలు





కారేపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త :

శ్రావణమాసం సందర్బంగా సింగరేణి మండలంలో అనేక గ్రామాల్లో మహిళలు ప్రత్యేకంగా ఇండ్ల వద్ద శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ పూలజు నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసం 2వ శుక్రవారం గ్రామాల్లో వరలక్ష్మీ వ్రత ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. కారేపల్లి





గ్రామంలో కొలువైన పెద్దమ్మతలనఇల ఆలయ శుక్రవారం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ పూజారి మల్లికార్జున శర్మ ఉదయం అమ్మవారికి పాలు, పంచామృతాలు, పసుపు, కుంకుమ, పండ్ల రసాలతో అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని పలు రకాల నోట్లతో అలంకరించారు. భక్తులు 108నిమ్మకాయలతో అమ్మవారికి నిమ్మకాయల దండ సమర్పించారు. కాగా కారేలపిలన కి చెందిన చిన్ని శ్రీనివాసరావు, లక్ష్మీకుమారి, పేర్ని వెంకటేశ్వర్లు, నాగమణి దంపతులు చీర, ఒడిబియ్యం సమర్పించి అమ్మవరాఇ మొక్క చెల్లించుకున్నారు. అనంతరం ఆలయంలోని వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, జంట నాగేంద్రుడు, ఆంజనేయస్వామి, నవగ్రహ, శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండేపూడి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు కంచి రమేష్, ఓరుగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్‌లలో ప్రత్యేక క్యాంపెయిన్ అందుబాటులో బిఎల్‌వోలు

కామేపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:



కామేపల్లి మండలంలో అన్ని పోలింగ్ స్టేషన్‌లలో ఓటరు నమోదు కొరకు ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ కె.లక్ష్మి శుక్రవారం తెలిపారు. ఈ నెల 26,27, సెప్టెంబర్ 2,3వరకు తేదీల్లో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి బూత్ లెవల్ అధికారి కేటాయించిన పోలింగ్ స్టేషన్‌లో ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. 1 అక్టోబర్ 2023 నాటికి 18సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరు ఓటు హక్కు కొరకు ఫారం-6ని వారి 10వ తరగతి మెమో, స్టడీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డుతో గ్రామ బీఎల్‌వోకి అందజేయాలన్నారు.

ఓటర్ కార్డులో ఏదైనా మార్పుల కొరకు ఫారం-8ని, ఎవరైనా ఓటరు చినోయినట్లేతే వారి కుటుంబ సభ్యులు చనిపోయిన వారి డెత్ సర్టిఫికేట్‌తో పాటుగా ఫారం-7ని బీఎల్‌వోకి అందజేయాలన్నారు. మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ మేరకు ప్రచారం కూడా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

# దివ్యాంగులకు దేవుడు ముఖ్యమంత్రి కేసీఆర్





పెనుబల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త

దివ్యాంగులకు దేవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా దివ్యాంగులకు పెంచిన ఆసరా పెన్షన్లను సండ్ర శుక్రవారం పెనుబల్లి మండల కేంద్రంలోని సప్తగిరి ఫంక్షన్ హాల్ నందు ప్రభుత్వ అధికారులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ సంక్షేమ రంగానికి పునాది వేసినది స్వర్గీయ నందమూరి తారక రామారావు అని, తన బాటలోనే పయనించిన స్వర్గీయ వైఎస్సార్ కూడా సంక్షేమ రంగానికి పెద్ద పీఠ వేశారని వారి ఆలోచనలకనుగుణంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అన్ని రంగాలను అభివృద్ధి చేస్తూ సంక్షేమానికి పెద్ద పీఠ వేసి తెలంగాణను దేశానికే దిక్సూచిగా మలిచారని, అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్ళుగా చూస్తూ పరిపాలన కొనసాగిస్తున్న కేసీఆర్‌కి మీ నిండు దీవెలను ఉండాలని పేర్కొన్నారు. నియోజకవర్గం మీద అసత్య ప్రచారాలు చేస్తూ విష బీజాలు నాటాలని చూస్తున్న ప్రతిపక్ష నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దని తెలియజేస్తూ మనం చేసిన అభివృద్ధిని మంత్రంగా జనాల్లోకి విస్తృతంగా తీసుకుపోవాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. అనంతరం దివ్యాంగులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, తహశీల్దార్ సుధీర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, వైస్ ఎంపిపి నరుకుళ్ళ కస్తూరి, జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, నీలాద్రి ఆలయ కమిటి చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు కనగాల సురేష్‌బాబు, ఎక్స్ ఎఎంసి చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, సర్పంచ్‌లు కాకా రుద్రజారాణి, తావూ నాయక్, కిరణ్‌రెడ్డి,గోదా చెన్నారావు, ఆళ్ళ అప్పారావు, తిరుమలశెట్టి నాగదాసు, సోడె రాంబాబు, మామిడి మైసయ్య, ఎంపిటిసి రావూరి రత్నకుమారి, నారుమళ్ళ లక్ష్మీబాబు, మండలంలోని వివిధ హోదాలలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ వ్యవసాయం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుంది





**- ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య**

పెనుబల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త

డ్రోన్ వ్యవసాయం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. మండల పరిధిలోని కోంద్రుపాడు గ్రామంలో స్వయం సహాయక మహిళా శక్తి సంఘం గ్రూప్ సభ్యులు కొనుగోలు చేసిన అగ్రికల్చర్ డ్రోన్‌ను కోంద్రుపాడు వ్యవసాయ క్షేత్రంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మొట్టమొదటి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోళ్ళలో మహిళలు కలిసి కష్టపడి పనిచేయడం వలన కొనుగోలు కేంద్రాలు సక్సెస్ అవటం రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఇదే పట్టుదలతో ఈ ప్రాంతం వరి వ్యవసాయం ఎక్కువగా ఉండటం వలన రైతులకు ఉపయోగపడే విధంగా డ్వాక్రా సంఘం సభ్యులు డ్రోన్‌ను సబ్సిడీపై కొనుగోలు చేశారని, డ్రోన్‌ను రైతులకు అద్దెకు ఇవ్వటం వలన ఆ సంఘం ఆర్థికంగా బలపడుతుందన్నారు. ఈ డ్వాక్రా మహిళా సంఘం వారు చేసే కార్యక్రమాలను ఇతర సంఘాలు ఆదర్శంగా తీసుకుని ఆర్థికంగా మహిళలు అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ప్రసాద్‌రాజు, ఏపిఎం నాగ పుల్లారావు, సర్పంచ్ తడికమళ్ళ సీత, ఎంపిడిఓ శ్రీనివాసరావు, తహశీల్దార్ సుధీర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, వైస్ ఎంపిపి నరుకుళ్ళ కస్తూరి, జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, నీలాద్రి ఆలయ కమిటి చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు కనగాల సురేష్‌బాబు, ఎక్స్ ఎఎంసి చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, సర్పంచ్‌లు కాకా రుద్రజారాణి, తావూ నాయక్, కిరణ్‌రెడ్డి,గోదా చెన్నారావు, ఆళ్ళ అప్పారావు, తిరుమలశెట్టి నాగదాసు, సోడె రాంబాబు, మామిడి మైసయ్య, ఎంపిటిసి రావూరి రత్నకుమారి, నారుమళ్ళ లక్ష్మీబాబులతో పాటు రైతులు నల్లమోతు వెంకటేశ్వరరావు, గరిమెళ్ళ సత్యనారాయణ, తేళ్ళూరి దామయ్య, బెల్లంకొండ చలపతిరావు, కొల్లి కృష్ణమూర్తి, కన్నం గౌరయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతనకల్‌లో గృహలక్ష్మి లబ్ధిదారుల గృహాల పరిశీలన



తల్లాడ, ఆగస్టు 25, ప్రభాతవార్త

మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో గృహలక్ష్మి పథకం క్రింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల గృహాలను శుక్రవారం తహశీల్దార్ వి. రవికుమార్ తనిఖీ చేశారు. ఇటీవల నూతనకల్ గ్రామంలో గృహలక్ష్మి పథకం క్రింద 135 మంది దరఖాస్తులు చేసుకోగా పంచాయితీ కార్యదర్శి ఎస్‌కె. ఎజాజ్ సర్వే చేశారు. తహశీల్దార్ పంచాయితీ కార్యదర్శిని దరఖాస్తులు ఎన్ని వచ్చాయి, ఎంత మంది అర్హులు అయ్యారని తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ గృహాలు లేని వారికి ప్రాధాన్యత ఇవ్వాలని, గుడిసెల్లో నివాసం ఉన్న వారికి ఇళ్ళు మంజూరవుతాయని, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా గృహం మంజూరైన లబ్ధిదారుడు బేస్‌మెంట్ నిర్మిస్తే లక్ష రూపాయలు మంజూరు అవుతాయని లబ్ధిదారులకు స్పష్టం చేశారు.




## న్యూ మోడల్ బైక్‌ను లాంచ్



కల్లూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త

కల్లూరు పట్టణంలోని శ్రీ రంగా ఆటో మొబైల్స్ ఆధ్వర్యంలో శుక్రవారం హీరో బి ఎస్6 గ్లామర్ ఎఫ్ఐ న్యూ మోడల్ బైక్‌ను కల్లూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉబ్బన ప్రభాకరరావు ఘనంగా లాంచ్ చేశారు. అనంతరం షోరూం అధినేత పోతుగంటి రాము మాట్లాడుతూ శ్రీ రంగా ఆటోమొబైల్స్ హీరో షోరూం నందు ఈ వాహనాలు అందుబాటులో ఉంటాయని రాము తెలిపారు. అందులో భాగంగా చీఫ్ గెస్ట్ ఉబ్బన ప్రభాకరరావుకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో షోరూమ్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉబ్బన ప్రభాకరరావు, షోరూం సిబ్బంది ఘనంగా ప్రభాకరరావుకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాలతో షోరూమ్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉబ్బన ప్రభాకరరావు, షోరూం అధినేత పోతుగంటి రాము, శ్రీరాం ఫైనాన్స్ మేనేజర్ మధు భాస్కర్, యం. యుగంధర్, బైక్ సూపర్‌వైజర్ షేక్ జాని, భవన నిర్మాణ కార్మికుల మండల అధ్యక్షులు ఉప్పు నరసింహారావు, భూక్యా ప్రశాంత్ నాయక్, భూక్యా ప్రసాద్ నాయక్, నర్సిరెడ్డి, హరిచంద్ర నాయక్, షేక్ రహీమ్, జాండిర్ శివ, పట్టణంలోని పలు బైక్‌ల మెకానిక్‌లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణమాస వరలక్ష్మి వ్రతాలు





కల్లూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త

శ్రావణా మాసాన్ని శుక్రవారంను పురస్కరించుకుని మొదటి శుక్రవారం వరలక్ష్మి వ్రతాలను మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి దేవతను పూజించి, భర్తల ఆశీర్వాదాలు పొంది, అక్షింతలు చల్లించికున్నారు. మండల పరిధిలోని పుల్లయ్య బంజర్‌తో పాటు కల్లూరుతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బందెర రామతులశి, కటికి మౌనిక, మల్లీశ్వరి, ఝాన్సీ, శ్రీలక్ష్మిదేవి, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల కొరకు శిక్షణ

కల్లూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య నిర్మూలనలో భాగంగా టైప్, షార్ట్ హ్యాండ్ నేర్చుకుని ఉన్న వారికి ప్రభుత్వం చక్కని అవకాశాలు కల్పిస్తుందని కల్లూరు శ్రీ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు, అస్ట్రాలజర్ కె. సత్యనారాయణమూర్తి (బీఎస్సీ, ఎఎల్.బి) ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పిజి, ఇంజనీరింగ్ చదివి ఉద్యోగ అన్వేషణలో ఉన్న వారు టైప్, షార్ట్ హ్యాండ్ నేర్చుకుని ఉద్యోగం సంపాదించాలనే శ్రద్ధ, ఆకాంక్ష ఉన్న వారికి తగిన రీతిగా ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉద్యోగవకాశాలు పొందుటకు మా కోచింగ్ సెంటర్‌నందు శిక్షణ ఇవ్వబడుతుందని, ఆశక్తి గల వారు మరిన్ని వివరాలకు 9014654788ను సంప్రదించాలని కోరారు.

# గోదావరి జలాలతో రైతుల కాళ్లు కడుగుతా: తుమ్మల

## -రానున్న కురుక్షేత్రంలో పోటీ ఖాయం... -ఏ పార్టీ ఎక్కడ అనేది నా ప్రజలే చెప్పాలి .

<u>తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :</u> నా ఆయుస్సు పోసి ప్రాణం ఇచ్చిన తల్లిదండ్రులతో పాటు నాకు రాజకీయం బిక్ష పెట్టిన పెద్దాయన మన మధ్య లేకపోయినా నేర్పిన రాజకీయ క్రమశిక్షణ ఆయన నడిచిన అడుగుజాడల్లో నడుస్తూ ఇంతవరకు ఎంతో మంది ముఖ్యమంత్రిల వద్ద పనిచేసే భాగ్యం కల్పించి పేద ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజల ఆధారాభిమానాలను పొందిన నేను రాజకీయంగా కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ దీవెనలతో ఉప ఎన్నికల్లో పోటీ చేసి అఖండ విజయం సాధించి పాలేరు ప్రజల చిరకాల కోరిక సాగునీరు అందించేందుకు భక్త రామదాసు ప్రాజెక్టు పేరుతో సాగునీరు అందించి పాలేరు రైతుల కాళ్లు కడిగే భాగ్యం కలిగినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నా.... ఇదే క్రమంలో 2018ఎన్నికల్లో సొంత పార్టీలో ఉన్న వారే వెన్నుపోటు పొడిచి రాజకీయంగా ఎదుర్కోలేక సొంత ప్రయోజనాల కోసం నన్ను ఒంటరిని చేసి అందరు కుమ్మక్కయ్యారు. పేద



ప్రజలకు ఎంతో సేవ చెద్దామని దృఢ సంకల్పంతో ఉన్న నన్ను యంగుడు మెతుకులకి ఆశపడి పేద ప్రజల కూడు లాక్కొని రాక్షస ఆనందం పొందారని ఆయన విమర్శించారు. ఆ కుట్ర నన్ను గమనిస్తారని ఆనుకున్న అధిష్టానం కూడా పెడచెవిన పెట్టడం తీవ్ర మనస్థాపానికి గురి చేసింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాల ప్రజల అభిప్రాయం మేరకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఏదో ఒక స్థానం నుంచి పోటీ చేసేందుకు నిర్ణయం తీసుకుంటానని ఆయన చెప్పడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలన ప్రకంపనలు సృష్టించింది. ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ అధిష్టానం అభ్యర్ధుల జాబితాను ప్రకటించిన అనంతరం మొట్టమొదటిసారిగా ఖమ్మం జిల్లాకు తుమ్మల నాగేశ్వరారవు వస్తున్న సందర్భంగా తమ అభినందనలు మా ప్రియతమ నేతకు అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ అధిష్టానం



ఆయనను చిన్నచూపు చూడడంతో ఆయన అనుచరులు అభిమానులు మద్దతుదారులు పెద్ద ఎత్తున తొలిసారి ఖమ్మం వస్తున్న సందర్భంగా నాయకుడు వస్తున్న సందర్భంగా 1000కార్లతో వేల మంది ప్రజలతో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. బీఆర్ఎస్ అధిస్టానానికి ఆయన ముఖ్యంగా తన మద్దతుదారుల అభిప్రాయం కేసీఆర్‌కు తెలియజేసేందుకు కృషి చేశారు. తమ ప్రజల అభిమానాలకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని మీ అభిమానానికి నా జీవితం ధన్యమైందని మీరు కోరుకున్న చోట నేను పోటీ చేస్తానని ఏ పార్టీ అనేది మీరే నిర్ణయించాలని ఆయన ఎంతో తీవ్ర ఆవేదనతో మాట్లాడారు. రానున్న ఎన్నికల కురుక్షేత్రంలో అంతిమం మనదేనని చెప్పడం తుమ్మల అనడం ఎన్నో మనసులకు ప్రశ్నలకు క్యాస్షన్ మార్క్ అయింది.

# మీకోసం పోటీ చేస్తా.. మళ్లీ ఎమ్మెల్యేగా వస్తా: మాజీమంత్రి తుమ్మల

<u>ప్రభాతవార్త ఖమ్మంరూరల్ ఆగస్టు 25</u> నాకు పదవి అలంకారం, అహంకారం, ఆధిపత్యం కోసం కాదు, మీ కోసమే రాజకీయ జీవితం, మీ కోసం పోటీ చేస్తా. మళ్లీ ఎంఎల్ఎగా వచ్చి మీసేవ చేస్తా అని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు.

శుక్రవారం తుమ్మల భారీ కాన్వాయ్‌తో ఖమ్మం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 45 సంవత్సరాలుగా పెంచి పోషించిన మీ బిడ్డను అని, ఈ పది నియోజకవర్గాల్లో శ్రీరామచంద్రుడు ఇచ్చిన శక్తి మేరకు అందరి కంటే మిన్నగా కృషి చేశాను అని అన్నారు. ఖమ్మం జిల్లా కోసం తాను



: మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్

ఎంతో కృషి చేశానని చెప్పుకొచ్చారు. జిల్లా ప్రజల జీవన స్థితిగతులను మెరుగు పడాలని అధికారం ఉన్నా, లేకున్నా తాను ప్రభుత్వ సహకారంతో తన జీవితం అంకితం చేశానని తెలిపారు. గోదావరి జలాలతో మీ పాదాలు కడిగేందుకు మళ్లీ ఎంఎల్‌గా వస్తానని, ఎక్కడా తలవంచే ప్రసక్తే లేదని, తన శిరస్సు నర్కుంటాను తప్ప తనవల్ల ఎవరూ తల దించుకోవద్దని ఆయన అన్నారు. తాను ఎం చేసినా ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసమేనని అన్నారు. తనకు ఎన్నికలు అవసరం లేదని, తన సుఖమయ జీవితం కోసం రాజకీయాలకు స్వస్తి చెబుతున్నానని, సిఎం కెసిఆర్‌కు చెప్పానని గుర్తు చేశారు. ఇటీవల కేసీఆర్ ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో తుమ్మల పేరు లేకపోవడం, ఆయన పోటీ చేస్తాననడం నియోజకవర్గంలో ఆసక్తికరంగా మారింది.

# మార్పు వైపు తెలంగాణ ప్రజలు

## -డబుల్ ఇంజన్ సర్కార్ కోసం ఎదురు చూపులు-మహారాష్ట్ర డిప్యూటీ స్పీకర్ సమీర్ పునాహర్

<u>కామేపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:</u> తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని కేసీఆర్ ప్రభుత్వం పోయి డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందని మహారాష్ట్ర బీజేపీ నాయకులు,డిప్యూటీ స్పీకర్ సమీర్ పునావార్ అన్నారు.కామేపల్లి మండలం రామకృష్ణపురం గ్రామంలో శుక్రవారం జరిగిన ఎమ్మెల్యే ప్రభాత్ యోజన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.దేశంలో అవినీతి లేని సుస్థిర పాలన ప్రధానమంత్రి నరేంద్రమోడీకే సాధ్యమన్నారు.కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి నిధులు పంపుతుంటే తెలంగాణ ప్రభుత్వం ఆ నిధులను కేంద్ర ప్రభుత్వం పేరు చెప్పకుండా తామే ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటు సొంత డబ్బా కొట్టుకుంటుందని విమర్శించారు.తెలంగాణ ప్రభుత్వ పెద్దలు భూ కబ్జాలకు సెటిల్‌మెంట్‌లకు పాల్పడుతున్నారని అందిన కాడికి దోచుకుంటున్నారని ఆరోపించారు.రానున్న ఎన్నికల్లో సీఎం కేసీఆర్



డబ్బులు వెదజల్లి గెలవడానికి ఇప్పటి నుండి ప్రయత్నాలు మొదలు పెట్టారని ఆరోపించారు.రాష్ట్రంలో 50శాతం ఓట్లతో బీజేపీ విజయం సాధిస్తుందని వెల్లడించారు.ప్రపంచ దేశాలు మోడీని విశ్వ గురువుగా చూస్తున్నాయని అన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు, రైతులు, విద్యార్థులు, మహిళలు , యువత తగిన బుద్ధి చెప్పి బీజేపీ అభ్యర్ధులను గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు జర్పుల రామారావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఊకె



అబ్బయ్య, బీజేపి రాష్ట్ర నాయకులు భాగం రంగారావు, నియోజకవర్గ నాయకులు గుగులోత్ రామచంద్రనాయక్, హతిరాం నాయక్, పున్యా నాయక్,రాష్ట్ర భూ సంరక్షణ కన్వీనర్ భూక్యా శ్రీనునాయక్, బీజేపీ జిల్లా నాయకులు జాటే శ్రీనుయాదవ్, వేముల వెంకటనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి రాయల రమణయ్య,సీనియర్ నాయకులు పోలూరి రామచంద్రయ్య, కొమ్మినేని భద్రయ్య, మల్లెంపాటి బసవయ్య,జర్పుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు మంజూరు చేయాలి



<u>నేలకొండపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:</u> అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు, గృహలక్ష్మి పథకం ప్రభుత్వం మంజూర్ చేయాలని సిపిఎం పార్టీ కొరట్లగూడెం జోన్ కన్వీనర్ పగిడికత్తుల నాగేశ్వరరావు డిమాండ్ చేసారు. శుక్రవారం కొరట్లగూడెం గ్రామం నందు గ్రామ సిపిఎం శాఖ సమావేశం పార్టీ నాయకుడు దేగల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కొరట్లగూడెం గ్రామ సిపిఎం శాఖ కమిటి కార్యదర్శిగా గురజాల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. అర్హత ఉన్నా అధికారుల నిర్లక్ష్యం వలన ఆసరా ఫెన్షన్‌లు పొందలేక పోతున్నారని ఆయన చెప్పారు. పాలేరు ఆయకట్టు చివరి భూముల వరకు సాగునీరు సరఫరా చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గురజాల ఉపేందర్, మంకెనపల్లి క్రాంతికిరణ్, దేగల హరిప్రసాదు, సిరికొండ వెంకట్రావమ్మ, చల్లగుండ్ల రమేష్, షేక్.రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రవేశాలకు చివరి గడువు ఈ నెల 31

<u>కామేపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:</u> కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2023-2024 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల ప్రక్రియ ఈ నెల 31తో ముగుస్తుందని ప్రిన్సిపల్ విద్యాసాగర్ శుక్రవారం తెలిపారు. 2021-23 విద్యా సంవత్సరాలలో కళాశాలలో ప్రభుత్వం అందించిన ఉచిత విద్య ద్వారా చదివిన విద్యార్థులు ఎల్.తరుణ్ ఎస్ఐటీ జలందర్‌లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (సీఎస్ఇ) విభాగంలో సీటు సాధించిన విషయం, ఆర్.వినయ్, ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ (ఓయుసీ), హైదరాబాద్‌లో ఎలక్ట్రినిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగం నుండి సీటు సాధించిన విషయం పాఠకులకు విధితమే. ఈ విద్యా సంవత్సరం 2023-24 కొరకు ఇంకా అడ్మిషన్లు జరుగుతూనే ఉన్నాయనీ కామేపల్లి మండలంలోనే కాక ఇంతర మండలాలలోని 10వ తరగతి పాస్ అయిన విద్యార్థినీ విద్యార్థులందరూ ప్రతిభ కలిగిన అధ్యాపకులు బోధిస్తున్న మన కామేపల్లి ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు పొంది వారి ఉజ్జ్వల భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు. వివిద రకాల ప్రభుత్వ, ప్రభుత్వేతర విద్యాసంస్థలో చేరినప్పటికి ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే అటువంటి విద్యార్థులు సైతం తిరిగి మన కళాశాలలో చేరవచ్చుననీ,ఏ విధమైన అడ్మిషన్ ఫీజు కానీ, అపరాధ రుసుము కానీ కళాశాలలో చెల్లించనక్కలేదని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాలను ఈ నెల 31లోగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# దివ్యాంగులకు సర్టిఫికెట్ అందజేత

<u>కామేపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:</u>



ముచ్చర్ల గ్రామ పంచాయితీకి చెందిన దివ్యాంగులకు పెన్షన్ రూ.వెయ్యి పెరిగినందుకు గాను ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ చేతుల మీదుగా సర్టిఫికెట్ శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ , ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి ,ప్రజాప్రతినిధులు, మండల నాయకులు,లబ్దిదారులు పాల్గొన్నారు.

# దళితబంధు పథకం దరఖాస్తులపై విచారణ ప్రక్రియ చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**



**కొత్తగూడెం, ఆగస్టు 25 - ప్రభాతవార్త:** దళితబంధు పథకానికి వచ్చిన దరఖాస్తులు విచారణ ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల దళితబంధు నియోజకవర్గ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీవోసీ మినీ సమావేశ మందిరంలో దళితబంధు రెండవ విడత ధరఖాస్తులు పరిశీలన, మొదటి విడత ఏర్పాటు చేసిన యూనిట్లు నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. దళితబంధు రెండవ విడతలో నియోజకవర్గానికి 1100 మంజూరు చేసినట్లు చెప్పారు. ఇపనపటి వరకు 3310 ధరఖాస్తులు వచ్చాయని, వచ్చిన ధరఖాస్తులు ఆధారంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి లబ్దిదారుల జాబితా తయారు చేయాలని అన్నారు. విచారణ ప్రక్రియ నిష్పక్షపాతంగా జరగాలని, దళితుల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా దళితబందు పథకాన్ని చేపట్టినట్లు చెప్పారు. యూనిట్ల ఎంపికలో సెక్టార్ అధికారులు లబ్దిదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని చెప్పారు. మొదటి విడతలో జిల్లాలో 421 యూనిట్లు ఏరాప్రటు చేసినట్లు అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ సంజీవరావు, దళితబందు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు



అర్జున్, జినుగు మరియన్న, వెంకటేశ్వర్లు, రాంప్రసాద్, సీతారాం, పశుసంవర్ధకశాఖ డీడీ పురంధర్, కమీషనర్లు పాల్గొన్నారు.

# మణుగూరులో మళ్లీ భూకంపం...

**- భయంతో వణికిన ప్రజలు**

**- 5సెకండ్ల పాటు కంపించిన భూమి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 25 ః** మణుగూరు మండలంలో శుక్రవారం భూమి మళ్లీ కంపించింది. మణుగూరు మండల, పట్టణ ప్రజలు భూ కంపానికి భయంతో వణికిపోయారు. తెల్లవారుజామున సుమారు 4గంటల 23నిమిషాల ప్రాంతంలో ఒక్కసారిగా భూమి కంపించింది. భూకంప తీవ్రత రిక్టరు స్కేలుపై 3.6గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. భూఅంతర్భాగంలో 30కిలోమీటర్ల లోపల కదలికలు సంభవించినట్లు పేర్కొంది. భూమి కంపించడంతో ఇండ్లలోని వస్తువులు ఒక్కసారిగా వాటంతటవే కిందపడ్డాయని దీంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటికి పరుగులు తీసినట్లు తెలిపారు. ఈ నెల 19న సాయంత్రం 4:35 గంటలకు మణుగూరు మండలంలో భూమి కంపించింది. కానీ అధికారికంగా మాత్రం ప్రభుత్వ యంత్రాగం నిర్ధారించలేదు. ఇప్పటికే రెండుసార్లు భూమికంపించడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.



# నాలుగు రోజులు జాగ్రత్తలు తీసుకుంటే కండ్లకలకను నివారించవచ్చు

**-ఏపీవో డేవిడ్‌రాజ్**

**భద్రాచలం ప్రభాతవార్త:** వాతావరణం మార్పు వలన సీజనల్ వ్యాధులతో పాటు కండ్ల కలక అనేది వైరస్ ప్రభావం వలన వస్తుందని నాలుగు రోజుల పాటు తగిన జాగ్రత్తలు తీసుకుంటే దానంతట అదే తగ్గిపోతుందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ ఇన్చార్జి ఆర్‌సిఓ గురుకులుం డేవిడ్‌రాజ్ అన్నారు. శుక్రవారం తన ఛాంబర్‌లో కండ్ల కలక సంబంధించిన భద్రాచలం హోమియోపతి డాక్టర్ వెంకటేశ్వర్లు ఏపీఓ జనరల్, యూనిట్ అధికారులకు మాత్రలు అందించారు. అనంతరం ఏపీఓ జనరల్ మాట్లాడుతూ.. వాతావరణం, దుమ్ము ధూళి ప్రభావం వలన కండ్ల కలక అనే వ్యాధి వ్యాపిస్తుందని తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఎటువంటి హానికరం ఉండదని కంట్లో ఉన్న నలుసు పూసుల రూపంలో బయటకు వస్తుందని అంతేగాని భయపడవలసిన పని ఏం లేదని ఆయన అన్నారు. తప్పనిసరిగా వైద్యులు సూచించిన ప్రకారము కండ్ల కలక వ్యాధి వచ్చినవారు ఐదు రోజులు ఈ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని, రానివారు ముందు జాగ్రత్తగా భోజనం చేసిన తర్వాత నాలుగు రోజులు తీసుకుంటే సరిపోతుందని అన్నారు. అనంతరం ఐటీడీఏ కార్యాలయంలోని వివిధ విభాగాలకు సంబంధించిన సిబ్బంది అందరికి మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి భీమ్, ఏపీఓ పవర్ మునీర్ పాషా, డిఎస్ఓ ప్రభాకర్‌రావు, హోమియోపతి సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ ఓటును పరిశీలన చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం, ఆగస్టు 25 - ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ ఓటును పరిశీలన చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. ఈ నెల 26వ తేదీ శనివారం నాడు, 27వ తేదీన ఆదివారం నాడు జిల్లాలోని 1095 పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితా పరిశీలనకు ప్రత్యేక కానయంపుఉల నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. అన్ని పోలిగ్ కేంద్రాల బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని, ప్రతీ ఓటరు తప్పనిసరిగా తన పేరును పరిశీలన చేసుకోవాలని అన్నారు. ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు కానీ మార్పులు చేర్పులు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించి నిర్దేశిత ఫారాలలో ధరఖాస్తు చేయాలని చెప్పారు. సలహాలు, సూచనలు కోసం బూత్‌స్థాయి అధికారులను అడిగి తెలుసుకోవాలని అన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఈ పరిశీలన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**- మణుగూరులో దివ్యాంగులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేసిన ప్రభుత్వవిప్ రేగా**



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 25 ః** అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, దేశంలో ఎక్కడాలేని విధంగా దివ్యాంగులకు రూ.4016లు అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అనిప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండల కేంద్రంలోని కిన్నెర కళ్యాణమండపంలో పినపాక నియోజకవర్గంలోని దివ్యాంగులకు మంజూరైన పెన్షన్ రూ.4016 పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గంలో 3287మంది దివ్యాంగులు ఉన్నట్లు, ప్రతిఒక్కరికి రూ.4016లు రాష్ట్రప్రభుత్వం అందజేస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ఎవరూ ఊహించని రీతిలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుకు సీఎం కేసీఆర్ చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అభివృద్ధిలో రాష్ట్ర రూపురేఖలే మారిపోయాయన్నారు. అన్నివర్గాలను ఆర్థికంగా ప్రోత్సహిస్తూ రాష్ట్రప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. పినపాక నియోజకవర్గంలో 1100మందికి దళితబందు ఇచ్చేందుకు అన్నిఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ రేగా దివ్యాంగులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నిమండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హ్యాట్సాఫ్ కలెక్టర్ మేడం...

**- అంగన్‌వాడీ కేంద్రంలో కలెక్టర్ కుమారుడు**

**కొత్తగూడెం, ఆగస్టు 25 - ప్రభాతవార్త:**



సాధారణంగా ఉన్నతాధికారుల పిల్లలను అంగన్‌డీ కేంద్రాల్లో, ప్రభుత్వ బడుల్లో చేర్చరు... వాళ్ల అధికారులు, కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం కూడా చేయించుకోరు... వారికి ప్రభుత్వం ఇచ్చే జీతం కావాలి కానీ ప్రభుత్వ బడులు, ఆస్పత్రులు మాత్రం వద్దు... అనే అధికారులు అందరూ ఉన్నారు... కానీ అదృష్టవశాత్తు జిల్లాకు వచ్చిన కలెక్టర్ అందరితో శభాష్ అనిపించుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల శుక్రవారం గాజులరాజం బస్తీ అంగన్‌వాడీ కేంద్రానికి తనిఖీకి వెళ్లిన సందర్భంగా తన కుమారుడు కియాన్‌ను అంగన్‌వాడీ కేంద్రంలో కూర్చోనిచ్చారు. అక్కడి పిల్లలతో ఆడుకునేందుకు బాబును వదిలేశారు. ఆమె కూడా సాధారణ గృహిణి లా కొద్దిసేపు అంగన్‌వాడీ కేంద్రంలో కూర్చున్నారు. ఇంచార్జి పీడీ లెనీనా, సీడీపీవో కనకదుర్గ, సూపర్‌వైజర్లు దగ్గరుండి ఆడించారు. కలెక్టర్ తన కుమారుడిని అంగన్‌వాడీ కేంద్రానికి తీసుకొచ్చి సామాన్యుడిలా పిల్లలతో పాటు ఆడే అవకాశం కల్పించడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది.

# ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ ఓటును పరిశీలన చేసుకోవాలి

**-ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్**

**భద్రాచలం ప్రభాతవార్త:**



ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ ఓటును పరిశీలన చేసుకోవాలని ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ తెలిపారు. శనివారం ఆదివారం 110 -పినపాక ౕ(ఎస్‌టీ) లోని 241 పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితా పరిశీలనకు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల బూతు స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని, ప్రతి ఓటరు తప్పని సరిగా తన పేరును పరిశీలన చేసుకోవాలని చెప్పారు. ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు కానీ మార్పులు చేర్పులు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించి నిర్దేశిత ఫారాలలో దరఖాస్తూ చేయాలని చెప్పారు. సలహాలు, సూచనలు కొరకు బూత్‌స్థాయి అధికారులను అడిగి తెలుసుకోవాలని చెప్పారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఈ పరిశీలన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఓటర్ నమోదు అధికారి పిలుపునిచ్చారు. 1.10.2023 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.